# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

మంగళవారం

06.01.2026


## తెలంగాణ శాసనమండలి లో

## – ఎమ్మెల్సీకవిత కన్నీరు

**- పార్టీ పేపర్లు,ఛానళ్లు తనకు మద్దతు**

**- ఇవ్వలేదని కవిత భావోద్వేగం**

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

తెలంగాణ శాసనమండలిలో ఎమ్మెల్సీ కవిత భావోద్వేగంగా ప్రసంగించారు. పేద ప్రజల మధ్యనే తాను ఎప్పుడూ పని చేశానని, బీడీ కార్మికులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఐకేపీ ఎంప్లాయీస్, జీహెచ్ఎంసీ కార్మికులు, టీచర్లు, నిరుద్యోగులు, ఆడబిడ్డలు, సింగరేణి ఉద్యోగులు, కరెంట్ ఎంప్లాయీస్‌తో సహా అనేక మందికి తన వంతు సహాయం అందించానని ఆమె వివరించారు. పార్టీ మౌత్ పీసులుగా వ్యవహరిస్తున్న పార్టీ పేపర్లు, ఛానళ్లు తనకు మద్దతు ఇవ్వలేదని కవిత ఆవేదన వ్యక్తం చేశారు.



## మేడారం జాతరకు ముఖ్యమంత్రి

## - రేవంత్ రెడ్డికి అధికారిక ఆహ్వానం

**- అసెంబ్లీ ఛాంబర్‌లో సీఎంను కలసి ఆహ్వాన పత్రిక అందజేత**

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్న ప్రపంచ ప్రసిద్ధి చెందిన అతిపెద్ద ఆదివాసీ గిరిజన ఆధ్యాత్మిక వేడుక మేడారం శ్రీ సమ్మక్కసారలమ్మ మహాజాతరలో పాల్గొనాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారిని అధికారికంగా ఆహ్వానించారు. ఈ మేరకు మంత్రులు కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మేడారం ఆలయ పూజారులతో కలిసి అసెంబ్లీ ఛాంబర్‌లో ముఖ్యమంత్రి గారిని కలసి జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా మేడారం శ్రీ సమ్మక్కసారలమ్మ మహాజాతరకు సంబంధించిన అధికారిక పోస్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆవిష్కరించారు.ప్రపంచవ్యాప్తంగా లక్షలాది భక్తులు తరలివచ్చే ఈ మహాజాతరను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు.



## కవిత తీరుతో కేసీఆర్ కంటతడి

## మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

**- ఆమె వెనుక ఎవరో ఉండి కేసీఆర్ ను**

**- మానసిక క్షభకు గురి చేస్తున్నరు**

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత తీవ్రంగా స్పందించారు. కవిత మాటలు బీఆర్ఎస్ పార్టీకి పెను ఇబ్బందిగా మారాయని, ఆమె వెనుక ఎవరో ఉన్నారన్నారు. కేసీఆర్ ను కంటతడి పెట్టిస్తూ మానసిక క్షభకు గురి చేస్తున్నారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే లందరూ అసెంబ్లీని బహిష్కరిస్తే, కవిత మాత్రం భిన్నంగా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. కవిత రాజీనామా పెద్ద డ్రామా అన్నారు.



## తెలంగాణప్రాజెక్టులకు తమ ప్రభుత్వం

# అడ్డు చెప్పలేదు, విద్వేషాలు కాదు

**- ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక వ్యాఖ్యలు?**

**- కృష్ణా డెల్టా అభివృద్ధి పేరుతో నీటిని తెలంగాణకు అందించాం**

**- రాయలసీమ లిఫ్ట్ పై సీఎం రేవంత్ వ్యాఖ్యల్ని ఏపీ ప్రభుత్వం ఖండన**

**- మాతృభాష మన మూలాలకు సంకేతంగా చంద్రబాబు అభివర్ణన**

(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

చంద్రబాబు ఏపీ సీఎం కీలక వ్యాఖ్యలు చేసారు. రాయలసీమ లిఫ్ట్ పై తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలను ఏపీ ప్రభుత్వం ఖండించింది. దీని పైన ఏపీ మంత్రి రామానాయుడు స్పష్టత ఇచ్చారు.కాగా, సీఎం చంద్రబాబు సైతం ఇదే సమయంలో కీలక వ్యాఖ్యలు చేసారు. కృష్ణా డెల్టా అభివృద్ధి పేరుతో నీటిని తెలంగాణకు అందించామని చెప్పారు. కాళేశ్వరం కట్టే సమయం లో అభ్యంతరం చెప్పలేదని గుర్తు చేసారు.ముఖ్యమంత్రి చంద్రబాబు తెలుగు మహాసభలో కీలక ప్రసంగం చేసారు. దేశంలో జాతీయ భావన పెరగాలని వ్యాఖ్యానించారు. ఒకరి భాషను మరొకరు గౌరవించుకోవాలని సూచించారు. మాతృభాష అమ్మతో సమానమని పేర్కొన్నారు. మాతృ భాషలో చదువుకున్న వారు ప్రపంచంలో ఏమైనా చేయగలరని చెప్పుకొచ్చారు. సంక్రాంతి కంటే ముందు వచ్చిన అమ్మభాష పండుగ ఇదని తెలిపారు. దేశంలో అనేక భాషలు ఉన్నా ఆరు భాషలకు మాత్రమే ప్రాచీన హోదా ఉందని వెల్లడించారు. ఇలాంటి సభలు తెలుగు భాష గొప్పతనాన్ని చాటేందుకు ఉపయోగపడతాయని వివరించారు. భాషాప్రయుక్త రాష్ట్రాలు రావాలని పోరాడిన వ్యక్తి మహనీయుడు పొట్టి శ్రీరాములును మరవలేమని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు కలవాలని పోరాడిన బూర్గుల రామకృష్ణారావు త్యాగం మరవలేమని చెప్పుకొచ్చారు. వారసులుగా భాషను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. మన ప్రాస, యాస, సందులు, సమాసాలు చాలా ప్రత్యేకమైనవని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.మాతృభాష మన మూలాలకు సంకేతంగా చంద్రబాబు అభివర్ణించారు. టెక్నాలజీతో భాష కనుమరుగవుతుందని అన్నారని.. కానీ టెక్నాలజీతో భాషను సులువుగా కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. కృష్ణా డెల్టా అభివృద్ధి పేరుతో నీటిని తెలంగాణకు అందించామని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో తన హయాంలో తెలంగాణ లో ఎన్నో సాగునీటి ప్రాజెక్టులు చేపట్టామని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టినప్పుడు అడ్డుపడలేదని వెల్లడించారు. తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు కాదు.. సమైక్యత అవసరమని చంద్రబాబు వివరించారు. నీటి విషయంతో పాటు ఇతర అంశాల్లో తెలుగువారు కలిసే ఉండాలి. గంగా-కావేరి కలవాలి. దేశంలో నీటి సమస్య పూర్తిగా తీరాలి. అదే తన కోరికని స్పష్టం చేసారు. గోదావరి-పెన్నా నదుల అనుసంధానం కావాలన్నారు. గోదావరి నీటిని తెలంగాణ వాడుకుంటే ఎప్పుడూ అడ్డుచెప్పలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.



## తెలుగు రాష్ట్రాల ఐక్యతతోనే

# తెలుగు జాతికి పురోగతి

**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు**

**తెలుగు భాష, సంస్కృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత**

**తెలుగు భాషే మన అస్తిత్వం,ఐక్యతే మన బలం**

**ఇరు రాష్ట్రాల మధ్య జల వివాదాలకు శాశ్వత పరిష్కారం తన లక్ష్యం**

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

తెలుగు రాష్ట్రాలు సమైక్యంగా ఉన్నప్పుడే తెలుగు జాతి సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు అన్నారు.ఇరు రాష్ట్రాల మధ్య జల వివాదాలకు శాశ్వత పరిష్కారం తన లక్ష్యమని స్పష్టం చేశారు.గుంటూరులో జరిగిన 3వ ప్రపంచ తెలుగు మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, తెలుగు భాష, సంస్కృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. తెలుగు ప్రపంచవ్యాప్తంగా 10 కోట్ల మందికి మాతృభాషగా ఉందని, టెక్నాలజీ సహాయంతో భాషను మరింత బలోపేతం చేయవచ్చని చెప్పారు. ఎన్టీఆర్ నుంచి ఆధునిక కవులు వరకు తెలుగు భాషకు సేవ చేసిన మహనీయులను స్మరించుకున్నారు. తెలుగు భాషే మన అస్తిత్వం, ఐక్యతే మన బలం అని చంద్రబాబు పిలుపునిచ్చారు.తెలుగు సాహిత్యంలో మనకు ముందుగా గుర్తు వచ్చేది అదికవి నన్నయ్య రాసిన మహాభారతం. కవిత్రయం నుంచి అష్ట దిగ్గజాల వరకు గురజాడ నుంచి శ్రీశ్రీ, దాశరథి వరకు ఎందరో మహానుభావులు తెలుగు భాషకు సేవ చేశారు.తెలుగు వైభవాన్ని చాటారు. పోతన భాగవతం, శ్రీనాథుడి భీమ ఖండం, వేమన, సుమతి, భాస్కర పద్యాలను మర్చిపోలేం. అన్నమయ్య, రామదాసు, వెంగమాంబ, మొల్ల ఇలా భక్తి మార్గంలోనూ తెలుగుకు వన్నె తెచ్చారు. తెలుగును విశ్వవ్యాప్తం చేశారు.తెలుగు సాహిత్యంలో విశ్వనాథ సత్యనారాయణ, సి.నారాయణ రెడ్డి, రావూరి భరద్వాజ జ్ఞానపీఠ్ అవార్డులు సొంతం చేసుకుని మన ఖ్యాతిని మరింత పెంచారు. గ్రాంథిక భాషకే పరిమితమైన తెలుగు వచనాన్ని ప్రజల వ్యవహార భాషగా మార్చిన మహనీయులు గిడుగు వెంకట రామమూర్తిని తెలుగు జాతి మర్చిపోదు. మద్రాసీలని పిలిచిన వారందరికీ తెలుగు వారి ఆత్మగౌరవం ఏమిటో చూపించిన వ్యక్తి ఎన్టీఆర్. నేను తెలుగువాడిని నాది తెలుగుదేశం పార్టీ అని ఎన్టీఆర్ చాటి చెప్పారు. దేశంలో మొదటిసారి భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు. ఆనాడు తెలుగు జాతి ఐక్యత కోసం బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఈనాడు పత్రిక ద్వారా తెలుగు భాషకు రామోజీ రావు చేసిన సేవను మరిచిపోలేం. సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపిన పీవీ నరసింహారావు తెలుగు వారు కావడం మనకు గర్వ కారణం. ఇటాలియన్ యాత్రికుడు నికోలో డి కాంటే తెలుగును ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ అన్నారు.తమిళ కవి సుబ్రమణ్య భారతి సుందర తెలుంగై అని కీర్తించారు.మన ప్రాస యాస, మన సంధులు సమాసాలు, మన సామెతలు పొడుపు కథలు అన్నీ మనకే ప్రత్యేకం. అందుకే దేశ బాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణ దేవరాయులు కీర్తించారని సీఎం చంద్రబాబు అన్నారు. నేను ఇచ్చిన ఐటీ పిలుపుతో ప్రపంచవ్యాప్తంగా మన తెలుగు వారు అద్భుతంగా రాణిస్తున్నారు. ప్రపంచంలో తెలుగు జాతి గొప్ప స్థానంలో నిలవాలన్నదే నా సంకల్పం.మన కవులు, కళాకారులు, వారసత్వ సంపదను కాపాడుకుందాం. భారతీయ కుటుంబ వ్యవస్థ ఎంతో గొప్పది. మన సంస్కృతిని చాటి చెప్పే పండుగలను ఆనందంగా జరుపుకుందాం అని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి గోవా గవర్నర్ పి. అశోక్ గజపతి రాజు, ఏపీ శాసనసభ స్పీకర్ సీహెచ్ అయ్యన్న పాత్రుడు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్థానిక ప్రజాప్రతినిధులు ప్రముఖులు హాజరయ్యారు



## సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలుతీసుకోండి

## స్పీకర్ కు బీఆర్ఎస్ ఫిర్యాదు

**- నదీజలాలపై చర్చలో సభను తప్పుదోవ పట్టించారని ఆరోపణ - రాయలసీమ ఎత్తిపోతల నిలిపివేత, కృష్ణాజలాల విశయం తప్పుదోవ**

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

నదీజలాలపై చర్చ సమయంలో సభను తప్పుదోవ పట్టించారని అందువల్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్?కు బీఆర్ఎస్ ఫిర్యాదు చేసింది.మేరకు ఇవాళ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ సెక్రటరీ తిరుపతికి ఫిర్యాదు కాపీ అందజేశారు. ఇటీవల శాసన సభలో కృష్ణా జలాలపై జరిగిన చర్చ సందర్భంగా తప్పుడు సమాచారం ఇచ్చి సభను తప్పుదోవ పట్టించిన సీఎం రేవంత్ రెడ్డి పై సభా హక్కుల ఉల్లంఘన కింద చర్యలు చేపట్టాలని కోరారు. అపెక్స్ కౌన్సిల్ సమావేశ మినిట్స్ పై సీఎం తప్పుదోవ పట్టించారని, రాయలసీమ ఎత్తిపోతల పనుల నిలిపివేత, కృష్ణా జలాల్లో తాత్కాలిక ఒప్పందంపై సీఎం సభను తప్పుదోవ పట్టించారని ఫిర్యాదులో ఆరోపించారు.



# డాక్టర్ బి ఎస్ రావు జ్ఞాపకార్థం జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్

**హయత్ నగర్ నీలగిరి వార్త**
**(జనవరి 05 )**

శ్రీ చైతన్య స్కూల్ సంస్థల ఫౌండర్ డాక్టర్ బి.ఎస్.రావు జ్ఞాపకార్థం దిల్సుఖ్నగర్ జోన్ లో జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ (2025) ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ హ్యాండ్ బాల్ క్రీడాకారుడు, కోచ్, రిటైర్డ్ క్రీడా నిపుణులు అనుముల దేవేందర్ విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అనుముల దేవేందర్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడతాయని, ప్రతిభ గల క్రీడాకారులు నిరంతర సాధన తో రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలని ఆయన ఆకాంక్షం చారు. అనంతరం జోనల్ స్పోర్ట్స్ మీట్లో దిల్సుఖ్నగర్ జోన్ ఏజీఎం ఎం. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శరీరానికి మంచి వ్యాయామాన్ని కలిగించడంతో పాటు మనసుకు మానసిక ప్రశాంతత తో పాటుగా క్రమశిక్షణ నాయకత్వ లక్షణా లను ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తా యన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంతో పాలుపంచుకొని తమ అత్యద్భుత ప్రతిభను ప్రదర్శించారు. అథ్లెటిక్స్,టీం గేమ్స్, సహా పలు క్రీడా పోటీలు నిర్వహించగా ప్రేక్షకులు, ఉపాధ్యాయులు క్రీడాకారులను ప్రోత్సహిస్తూ అభినందనలు వెల్లువెత్తాయి. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు ముఖ్య ముఖ్య అతిధి అనుముల దేవేందర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం



వల్ల విద్యార్థుల్లో నూతన ఉత్తేజం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దిల్సుఖ్నగర్ జోన్ రీజినల్ ఇంచార్జ్ ఎన్ రవీందర్ రెడ్డి, రవితేజ, దిల్సుఖ్నగర్ జోన్ ప్రిన్సిపాల్, అకాడమిక్ డీన్స్, ఓరియంటేషన్ ఇన్చార్జులు,కోఆర్డినేటర్లు, వైస్ ప్రిన్సిపాల్, ఏవోస్, జోనల్ పీఈటీలు, పీఈటీలు, అధ్యా పకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మియాపూర్ లో బైక్ చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాను అరెస్టు చేసిన పోలీసులు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మియాపూర్ లో బైక్ చోరీలకు పాల్పడుతున్న ముఠాను అరెస్ట్ చేసిన మియాపూర్ స్టేషన్ పోలీసులు నిందితుల వద్ద నుండి 80 లక్షల రూపాయలు విలువచేసే 24 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. కె టి ఎం రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ లే నిందితుల టార్గెట్ మొత్తం నలుగురు ఒక ముఠాగా ఏర్పడి బైక్ చోరీకు పాల్పడుతున్ననిందితులు.నిందితుల్లో ఇద్దరినీ అరెస్టు చేసిన మియాపూర్ పోలీసులుసాయి కిరణ్(23) లీలా సాయి(21) ను అదుపులోకి తీసుకున్నారు మియాపూర్ పోలీసులు విజయ శివ సాయి ప్రసాద్(25) ప్రస్తుతం అనకాపల్లిలోని పోలీసులు అదుపులో గడ్డం ప్రవీణ్ (25)పరారీలో ఉన్నాడు నలుగురు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంకి చెందినవారు.నిందితులపై పలు పోలీస్ స్టేషన్లలో బైక్ చోరి కేసులు నమోదు అయ్యాయని పోలీసులు తెలిపారు.



# డబుల్ బెడ్ రూమ్స్ వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ ను తరలించండి

## - సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ సభ్యుడు రాథోడ్ సంతోష్

**నీలగిరి వార్త ప్రతినిధి**
**(టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

నిజాంపేట్ సర్కిల్ పరిధిలో ఉన్న డబుల్ బెడ్ రూమ్స్ వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ ను వెంటనే తరలించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిజాంపేట్ సర్కిల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ సభ్యుడు రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్స్ వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ తరలించి స్థానికుల ఆరోగ్యా లను కాపాడాలని సిపిఎం పార్టీగా కోరుతున్నాము. ఈ డంపింగ్ యార్డ్ కారణంగా డబుల్ బెడ్ రూమ్స్ వద్ద ఈగలు, దోమలు, వీధి కుక్కలు, పందికొక్కులు, ఎలుకలు విపరీతంగా పెరిగి స్థానికు లను ఆనారోగ్యానికి గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విపరీతమైన దుర్గంధంతో డబుల్ బెడ్ రూమ్స్ వాసులు అక్కడ నివసించలేని పరిస్థితి నెలకొందన్నారు. దోమలతో డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాల బారిన పడుతున్నారని తెలిపారు. డంపింగ్ యార్డ్ ను ఆనుకొని మహిళా డిగ్రీ కళాశాల నిర్మాణం పూర్తి అయినా ఈ డంపింగ్ యార్డ్ కారణంగానే మహిళా కళాశాల ఏర్పాట్లు జాప్యం అవుతుందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. స్థానికంగా బాచుపల్లి, నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్స్, తెలుగు యూనివర్సిటీ, మహిళా డిగ్రీ కళాశాల, సాయి నగర్, రాజీవ్ గృహకల్ప పరిసర కాలనీల ప్రజలు డంపింగ్ యార్డ్ తో చాలా ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. నిజాంపేట్ సర్కిల్ కమిషనర్ , రెవెన్యూ అధికారులు కల్పించుకొని డబుల్ బెడ్ రూమ్స్ వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ ను వెంటనే తరలించాలని డిమాండ్ చేశారు. నిజాంపేట్ డంపింగ్ యార్డ్ లో ఎక్కడెక్కడో చెత్త అంతా అక్కడికి తెచ్చి దుర్వాసనతో ప్రజల ప్రాణాలకు గండంగా మారుతున్న పట్టించుకోని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, డంపింగ్ యార్డ్ తో ఇబ్బంది పడుతున్న చర్యలు చేపట్టకపోవడం సరికాదన్నారు, కుత్బుల్లాపూర్



నియోజవర్గం స్థానిక ఎమ్మెల్యే నిజాంపేట్ సర్కిల్ డంపింగ్ యార్డ్ తో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న ఇప్పటివరకు స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు, గతంలోనే అధికారుల దృష్టికి డంపింగ్ యార్డ్ విషయంలో మాట్లాడిన త్వరలో ఇక్కడ్నుంచి డంపింగ్ యార్డ్ తరలిస్తామన్నట్టు మాట్లాడి ఇప్పటివరకు డంపింగ్ యార్డ్ గాని తరలించకపోవడం సిగ్గుచేటు అన్నారు, ప్రజలకు సమస్యగా మారిన డంపింగ్ యార్డ్ ను అక్కడి నుంచి తరలించాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్న లేని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాము... ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాజీవ్ గృహకల్ప శాఖ కార్యదర్శి ఎన్.బాలపీర్, సిపిఎం పార్టీ రాజీవ్ గృహకల్ప నాయకులు పి. స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఆనందమే కొత్త ఏడాదికి ఆహ్వానం

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని ఫస్ట్ ఎవెన్యూ కాలనీలో ఉన్న స్కోలా కిడ్జ్ ఉ ది డిజిటల్ ప్లే స్కూల్లో నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో ఘనంగా ఆహ్వానించి స్కూల్ డైరెక్టర్లు చక్రి,నాగదీప్ గౌడ్ మరియు కృష్ణ తేజ ఆధ్వర్యంలో ప్రతి విద్యార్థి ఫోటోతో ప్రత్యేకంగా రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి, తల్లిదండ్రుల సమక్షంలో ప్రతి చిన్నారికి అందజేసి విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులకు హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి. ఈ కార్యక్రమంలో నార్లకంటి దుర్గయ్య, పెద్దింటి సాయిలు, శ్రీనివాస్ ముదిరాజ్, శ్రావణ్ కుమార్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు మూడు లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి**
**(టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన దమ్మలపాటి ఆచార్య, అక్కిరెడ్డి సత్తిబాబు, బొక్క ధరణి, మిరాకుల ఝాన్సీ, ముత్యపాగ జానకి గార్లు గతంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి తన నివాసం వద్ద మూడు లక్షల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ గారు మాట్లాడుతూ. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అలాగే మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుంన్నారని కొనియాడారు. ప్రజాపాలనలో పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజా నర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు గుంజా శ్రీనివాస్, మోటే శ్రీనివాస్ యాదవ్, చౌద శ్రీనివాస్,



కూన రాఘవేందర్ గౌడ్, నాగిళ్ల శ్రీనివాస్, భరత్ గౌడ్ (ఓబీసీ సెల్), ఉలిపి శ్యామ్, గౌరిశెట్టి శివ ఈశ్వరరావు, మక్బూల్ బాయ్, భరత్, రామకృష్ణారెడ్డి, యాదగిరి, బాలయ్య, నరేందర్, సత్యనారాయణ, శంకర్, మరియు లబ్దిదారులు, నియోజక వర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 294 డివిజన్ బహదురుపల్లి పరిధిలోని పోచంపల్లి డబుల్ రూమ్ ప్రాంతంలో శ్రీహరి గారు ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర జాతీయ పౌర సరఫరాల పతాక దుకాణాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి అర్హ కుటుంబానికి ఆహార భద్రత కార్డు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజా సంక్షమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్ పి వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాము గౌడ్, మైసిగారి శ్రీనివాస్ , కావలి గణేష్, యువజన సీనియర్ నాయకులు బొంగునూరి కిశోర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కుల మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి, అకుల ప్రేమ్ కుమార్, సదానందం మరియు డబల్ బెడ్ రూమ్ వాసులు పాల్గొన్నారు.



# హైందవ ధర్మ జాగరణ ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు






- ఆకట్టుకున్న కూచిపూడి, కోలాటం...
- చిన్నారులచే నిర్వహించిన భగవద్గీత పారాయణం

**నీలగిరి వార్త ప్రతినిధి**
**(టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

హైందవ ధర్మ జాగరణ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతి ఉత్సవంను ఘనంగా నిర్వహించారు. మల్లారెడ్డి నగర్, చెన్నకేశవ నగర్, యెండమూరి లేఅవుట్, ద్వారకా నగర్ ఈ నాలుగు కాలనీలలో అత్యంత వైభవంగా, ఐక్యతతో వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో సుమారు 250 మందికి పైగా యువతతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో కూచిపూడి, కోలాటం వంటి సాంప్రదాయ సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులచే నిర్వహించిన భగవద్గీత పారాయణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించగా, వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా చిన్నారులు గానం చేసిన "వందేమాతరం" పాట ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావాన్ని రగిలించిన ప్రధాన హైలైట్ గా నిలిచింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులు ఉప్పల రాజు,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, హిందూ వాహినిపాడిగి శంకర్ రెడ్డి, (ఎస్ సర్పంచ్ గాజుల రామారం ) టెంటు ప్రసాద్ వ్యవస్థాపకులు ఉ వైస్ చైర్మన్, అక్షయ విద్య కేంద్రం ప్రశాంతి,కార్పొరేటర్ రావుల శేషగిరి రావు, హైందవ ధర్మ జాగరణ విజయ వంతం చేసిన బృంద సభ్యులు దంపన బోయిన శ్రీనివాసు (అధ్యక్షులు), శివాన ందం (వర్కింగ్ ప్రెసిడెంట్), ( ఉపదక్షులు ) ఓంకార్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, డీఎల్ఎన్ చారి,జానకి రామ్, శివరాజ్ చింత (జనరల్ సెక్రటరీ), ( కోశాధికారి )సుమన్ రెడ్డి జి, (హెనరీ అడ్వైసర్) వాసుదేవరావు, మల్లేశం, లక్ష్మ రెడ్డి,(ఆర్గనైజింగ్ సెక్రెక్టరీ )రేవతి సింగ్, కిష్ట రెడ్డి, సుబ్బి రామ్ రెడ్డి(మీడియా కోఆర్డినేటర్ ) తిరుపతి రెడ్డి, లక్ష్మణ్ రావు, సజ్జ వెంకటేశ్వరరావు,(కల్చరల్ సెక్రెక్టరీ )సాయినాథ్, జి. విక్రమ్, జి. రాజేష్, (జాయింట్ సెక్రెక్టరీ)సందీప్ జాదవ్, శ్రీకాంత్, నాగభూషణం తదితరులు .యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావం పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈస్వామి వివేకానంద 163వ జయంతి ఉత్సవం నాలుగు కాలనీల ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో రాజకీయ పార్టీ నాయకులతో ముగిసిన సమావేశం

**దేవరకొండ నీలగిరి వార్త**

మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికల సందర్భంగా సోమవారం దేవరకొండ పురపాలక సంఘం నందు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశం లో మున్సిపల్ కమిషనర్ వై. సుదర్శన్ రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడుతూ సలహాలు సూచనలు స్వీకరిస్తామని తెలిపారు. ఈ నెల 9 వ తేదీ వరకు ఓటర్ల జాబితా పిర్యాదులను స్వీకరించి 10 వ తేదీన తుది ఓటర్ల జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు.



# రంగా రెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ

**నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్05/01/2026**

రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండల్ వెల్ జర్ల ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గందే సురేష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 25000 నోట్ బుక్స్ పంపిణీలో భాగంగా ఈరోజు వెలజర్ల గ్రామంలో పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు విద్యార్థులు గురువులు చెప్పే విద్యని క్రమశిక్షణతో చదివి ఉన్నత పదవుల్లో ఉండాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో నోట్ బుక్స్ పంపిణీకి ఆర్థికంగా సహకరించిన షాద్ నగర్ గురు కృప ఫ్రజూ ఏజెన్సీ ప్రొప్రైటర్ ఇల్లూరి శ్రీనివాస్, బాబు, వారి సతీమణి ఇల్లూరి రూపదేవి మాట్లాడుతూ న జన్మదిన సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం ఎంతో సంతోషం కలిగించిందని రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా మాజీ అధ్యక్షరాలు ఇల్లూరి రూప దేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫరూక్నగర్ మండలం మాజీ అధ్యక్షులు అనుమారి మురళీధర్, సామజిక కార్యకర్త నీల రవీందర్, వాసవి క్లబ్ జోన్ పర్సన్ కొండా రమాదేవి, షాద్ నగర్ మహిళా సంఘము మెంబెర్ అరుణ, పాఠశాల హెడమాస్టర్ ఇమ్మానియేల్, రిటైర్డ్ టీచర్ శ్యామల, ఉపాధ్యాయులు వెంకటేశం శివాజీ ఉపాధ్యాయురాలు ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి కార్యక్రమము లో వచ్చిన ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## - వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశము హాలు నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 85 ఫిర్యాదులు వచ్చాయని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు ఇంచార్జి అదనపు కలెక్టర్ రాజేశ్వరి, అదనపు కలెక్టర్ సుదీర్, ట్రైని కలెక్టర్ హర్ష్ చౌదరి, ఆర్ డి ఓ మంగీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర,డి ఆర్ డి ఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదులను సంబంధిత అధికారులు దరఖాస్తు లను పెండింగ్ లో ఉంచ కుండా ప్రజ ల సమస్యలను సత్వరమే పరిష్కరించెందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

**ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.**



# ఏపీ కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ కి ఘన సన్మానం చేసిన డి ఎస్ ఆర్ కె ప్రసాద్, లీల ప్రసాద్ లు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్గా ప్రమాణ స్వీకారం చేసిన అడుసుమిల్లి శ్రీనివాస రావు ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, లీల ప్రసాద్ లు మర్యాదపూర్వకంగా కలసి శాలువాలతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మరియు మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, దొప్పలపూడి వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము తదితరులు పాల్గొన్నారు.



# కుత్బుల్లాపూర్ ట్రస్మా నూతన కమిటీ ఎన్నిక

## - అభినందించిన ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శివరాత్రి యాదగిరి

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

తెలంగాణ రాష్ట్రంలో రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శివరాత్రి యాదగిరి తెలిపారు. ఆదివారం కుత్బుల్లాపూర్ మండలం పరిధి (పూర్ణిమ భవన్) లో ఏర్పాటు చేసిన ట్రస్మా మండల సర్వసభ్య సమావేశం ఎన్నికల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శివరాత్రి యాదగిరి ముఖ్య అతిథిగా హాజరై కొత్తగా కొలువు దీరిన కుత్బుల్లాపూర్ మండల నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. జే నాగరాజ్ గౌడ్ ట్రస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎలక్షన్ కమిషనర్ గా నిర్వహించిన ఎన్నికలో నలుగురు సభ్యులు అధ్యక్ష పదవికి నామినేషన్ సమర్పించగా ప్రధాన కార్యదర్శిగా ఒకరు, ఆర్థిక కార్యదర్శిగా ఇద్దరు నామినేషన్ సమర్పించారు. దీనికి పెద్దలందరూ సమక్షంలో ఎన్నిక ఓటింగ్ కాకుండా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం కొరకు పోటీలో నిలిచిన నలుగురు అధ్యక్షులలో ముగ్గురు గౌరవంగా పెద్దలపై ఉన్న గౌరవంతో ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించి అధ్యక్షులుగా జీ తిరుపతిరెడ్డిని , ప్రధాన కార్యదర్శిగా కె నర్సిరెడ్డిని, కోశాధికారిగా డాక్టర్ టీ పవన్ కుమార్ ల ఏకగ్రీవ ఎన్నికకు సహకరించి నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికలకు సహకరించిన షబానా అఫ్రోజ్, డాక్టర్ బోసాని బాలరాజు బల్వంత్ కుమార్ లకు కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా సెల్ కన్వీనర్ డాక్టర్ బోసాని బాలరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డేనియల్ రాజ్ వనజ అశోక్, మహబూబ్నగర్ జిల్లా నుండి విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు మెగా రెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఈశ్వర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి అశోక్, మేడ్చల్ జిల్లా కోశాధికారి కే పరశురామ్ గౌడ్,




మేడిపల్లి మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు కే శ్రీనివాసచారి, సీనియర్ కరస్పాండెంట్ టీ కోటిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు మండల ప్రాథమిక సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు పేరు పేరునా కృతజ్ఞత అభినందనలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు జి తిరుపతిరెడ్డి ప్రధాన కార్యదర్శి కే నర్సిరెడ్డి ఆర్థిక కార్యదర్శి డాక్టర్ టీ పవన్ కుమార్ లను రాష్ట్ర , జిల్లా మండల సభ్యులు సన్మానం చేశారు.

# మియాపూర్ లో రామ ప్రభు అద్వర్యంలో ముగ్గుల పోటీలు బహుమతుల ప్రదానం



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ కాలనీలో అట్టేపల్లి రామ ప్రభు (చైర్మన్ ఆఫ్ అట్టేపల్లి చారిటబుల్ ట్రస్ట్) ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించి బహుమతులు అందించారు. మొదటి బహుమతిగా గ్రైండర్, రెండవ బహుమతి రైస్ కుక్కర్, మూడవ బహుమతి డిన్నర్ సెట్, నగదు బహుకరణ.పోటిలో పాల్గొనిన ఆడబిడ్డలందరికీ చీరలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్టాలిన్ నగర్ ఎల్లమ్మ పోచమ్మ ఆలయకమిటీ సభ్యులు భాగ్యమ్మ,విజయ, లతా కాలనీ ఆడబిడ్డల కాలనీ సభ్యులు రాజు, శ్రీను, సంతోష్, సాయిగౌడ్, ప్రసాద్ ఏఆర్ పి టీమ్ సభ్యులు వినీత్,సాయితేజ, అజయ్,సతీష్, కిరణ్,హరినాథ్,సోమేశ్వర్, శివయ్య, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.ప్రగతి ఎంక్లెవ్‌లో..నూతన సంవత్సర ఆరంభం, సంక్రాంతి పండుగ శుభ సందర్భంగా ప్రగతి ఎన్‌క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అట్టేపల్లి రామ ప్రభు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా జరిగాయి తదనంతరం బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా గ్రైండర్ రెండో బహుమతిగా రైస్ కుక్కర్ మూడో బహుమతిగా డిన్నర్ సెట్ బహుకరించారు.



కార్యక్రమంలో పాల్గొనిన ఆడబిడ్డలందరికీ బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు, పిల్లలు కాలనీ పెద్దలు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ప్రముఖ నాయకులు ముప్వ సత్యనారాయణ, సమ్మెట ప్రసాద్ ,డి ఎస్ ఆర్ కె ప్రసాద్, అన్వర్ షరీఫ్ ,అట్టేపల్లి పురుషోత్తం ,లీలా ప్రసాద్, అసోసియేషన్ సభ్యులు దయాకర్ ఖాజా, స్వామి , వినీత్ చంద్రహాస్, సుమన్,రాములు,వాణి, ప్రసాద్ రామ ప్రభు టీమ్ సభ్యులు సాయితేజ,కిరణ్,అజయ్ సతీష్, వీర రమేష్,యాకయ్య,నగేష్, శ్రవణ్, సోమేశ్వర్,ప్రవీణ్, ప్రశాంత్, హరినాథ్, సతీష్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నేత కట్ల చంద్రశేఖర్ రెడ్డి, ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ వేముకుంట గౌతమి నగర్, శ్రీ శ్రీ శ్రీ మహాశక్తి లలిత పోచమ్మ మందిర ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ యువనేత కట్ల చంద్రశేఖర్ రెడ్డి, ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలలో భాగంగా ముగ్గుల పోటీలు, నిర్వహించరు, ఈ ముగ్గుల పోటీలో స్థానిక మహిళలే కాకుండా ఇతర కాలనీలకు చెందిన మహిళలు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నిర్వాకులు కట్ల చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగు ప్రజల జీవన విధానానికి, వ్యవసాయ సంస్కృతికి, ఆధ్యాత్మిక భావనలకు ప్రతీకగా నిలిచే అతిపెద్ద పండుగ సంక్రాంతి. ఇది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు.ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధానికి, కష్టానికి ఫలితం దక్కిన ఆనందానికి, కుటుంబ బంధాల బలానికి ప్రతిరూపం. తరతరాలుగా కొనసాగుతున్న ఈ మహా పండుగ నేటికీ అదే ఉత్సాహంతో, అదే సంప్రదాయ ఘనతతో జరుపుకుంటుండటం విశేషం.సంక్రాంతి అంటే రైతు చిరునవ్వు. పొలాల్లో పండిన పంట చేతికి రావడంతో భూమాతకు, సూర్యదేవునికి కృతజ్ఞతలు తెలుపుకునే సమయం. అందుకే ఈ పండుగను కృతజ్ఞతా పండుగగా కూడా భావిస్తారు. భోగి, మకర సంక్రాంతి, కనుమగా మూడు రోజుల పాటు జరుపుకునే ఈ సంబరాలు గ్రామీణ జీవనాన్ని మరింత ఉత్సాహంగా మారుస్తాయి. అలాగే భోగి, పాతదాన్ని వీడి కొత్తదానికి స్వాగతం సంక్రాంతి సంబరాలకు ఆరంభం భోగి పండుగతోనే. పాతదాన్ని విడిచి కొత్త ఆశలతో ముందుకు సాగాలనే సందేశాన్ని భోగి మంటలు తెలియజేస్తాయి. ఇంటి ముందు భోగి మంటలు వేయడం ద్వారా దుష్టశక్తులు దూరమవుతాయని, శుభశక్తులు ప్రవేశిస్తాయని సనాతన ప్రజల నమ్మకం.ఈ రోజున ఇళ్లను శుభ్రపరచడం, కొత్త వస్తువులను కొనుగోలు చేయడం, పిల్లలకు భోగి పళ్ళు పోయడం వంటి సంప్రదాయాలు కుటు ంబ వాతావరణాన్ని మరింత ఆనందంగా మారుస్తాయి.మకర సంక్రాంతి, ఉత్తరాయణ పుణ్యకాల ఆరంభంమకర సంక్రాంతి రోజున సూర్యుడు మకర రాశిలో ప్రవేశిస్తాడు. ఈ రోజుతో ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమవుతుందని శాస్త్రాలు చెబుతాయి. సూర్యుడు సమస్త జీవరాశికి ప్రాణాధారం కావడంతో ఆయనను ప్రత్యక్ష దేవుడిగా ఆరాధించడం మన భారతీయ సనాతన సంప్రదాయం. ఈ సందర్భంగా తెల్లవారుజామునే స్నానాదులు చేసి సూర్యదేవునికి అర్ఘ్యప్రదానం చేస్తారు. నూతన ధాన్యాలు, నువ్వులు, బెల్లం, చెరకు, పాయసం వంటి నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పూజల ద్వారా ఆరోగ్యం, ఆయుష్షు, సమృద్ధి లభిస్తాయని భక్తుల విశ్వాసం. మకర సంక్రాంతి మనకు క్రమశిక్షణ, ధర్మం, ప్రకృతితో సమన్వయంగా జీవించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తుంది.. రంగురంగుల ముగ్గులు.మహిళల కళాత్మక ప్రతిభకు వేదిక..సంక్రాంతి పండుగ అనగానే ముందుగా గుర్తుకు వచ్చేది రంగురంగుల ముగ్గులే. తెల్లవారుజామున ఇళ్ల ముందు మహిళలు వేసే ముగ్గులు శుభ సూచకాలు మాత్రమే కాకుండా, సంప్రదాయ కళలకు నిలువెత్తు నిదర్శనం. పంటలు, సూర్యుడు, దేవతలు, ప్రకృతి,




గ్రామీణ జీవన దృశ్యాలతో అలంకరించిన ముగ్గులు పల్లె సంస్కృతిని ప్రతిబింబిస్తాయి. సంక్రాంతి సందర్భంగా నిర్వహించే ముగ్గుల పోటీలు మహిళల సృజనాత్మకతను వెలికి తీస్తూ, సామాజిక ఐక్యతను పెంపొందిస్తున్నాయి. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకూ ఈ పోటీలను ఆసక్తిగా తిలకిస్తారు. సంప్రదాయాన్ని కొత్త తరానికి చేరవేసే వేదికగా ఇవి నిలుస్తున్నాయి. కనుమ రైతు జీవనానికి అంకితం సంక్రాంతి పండుగలో చివరి రోజు కనుమ. ఇది పూర్తిగా రైతు జీవితానికి అంకితం. పశువులను అలంకరించి పూజలు చేయడం, వ్యవసాయ పనిముట్లను శుభ్రపరచి గౌరవించడం ఈ రోజు ప్రత్యేకత. వ్యవసాయం, పశుసంపద మధ్య ఉన్న అనుబంధాన్ని కనుమ పండుగ గుర్తు చేస్తుంది. ఈ రోజు గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంటుంది..సంస్కృతి, సంప్రదాయం, సమరసత. సంక్రాంతి సందేశం..సంక్రాంతి పండుగ మనకు కేవలం ఆనందాన్ని మాత్రమే కాదు, జీవన విలువలను కూడా నేర్పుతుంది. కుటుంబ సభ్యులంతా కలిసి గడపడం, పెద్దలకు గౌరవం ఇవ్వడం, ప్రకృతిని కాపాడుకోవడం వంటి విలువలను ఈ పండుగ గుర్తు చేస్తుంది.ఆధునికత ఎంత పెరిగినా, సంక్రాంతి లాంటి పండుగలు మన మూలాలను గుర్తు చేస్తూ సమాజాన్ని ఏకం చేస్తున్నాయి.తరతరాలుగా కొనసాగుతున్న ఈ మహా పండుగ తెలుగు సంస్కృతికి చిరస్థాయిగా నిలుస్తూ, రాబోయే తరాలకు కూడా అదే విలువలను అందిస్తోంది. అంటూ, కట్ల చంద్రశేఖర్ రెడ్డి. సంక్రాంతి పండుగ గురించి క్షణ్ణంగా విస్తృతంగా వివరించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలయ ధర్మకర్త గుర్రపు రవీందర్ రావు మాజీ కౌన్సిలర్. గుర్రపు విజయలక్ష్మి.గుర్రపు శ్రీకాంత్. కాలనీ ప్రెసిడెంట్ ప్రసాద్ రావు.శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు హయాజ్ అహ్మద్ ఖాన్. సౌందర్య రాజన్. హరికిషన్, మహిళా కాంగ్రెస్ నాయకులువివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు, యువతులు, స్థానిక నాయకులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొని ముగ్గుల పోటీలను వీక్షంచారు. విజేతలకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ ముగ్గుల పోటీలు సంక్రాంతి పండుగ ఉత్సాహాన్ని ప్రజల్లో మరింత పెంచి, ప్రాంతంలో పండుగ వాతావరణాన్ని సృష్టించాయని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

# హయత్ నగర్ లో ఘనంగా టాటా మోటర్స్ 'సెలెక్ట్ ఆటోమోటివ్స్ ' షోరూం ప్రారంభోత్సవం

**హయత్ నగర్ నీలగిరి వార్త (జనవరి 5) :**



హయత్ నగర్ డివిజన్ పరిధిలోని భాగ్యలత కాలనీ ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన టాటా మోటార్స్ సెలెక్ట్ ఆటోమోటివ్స్ షోరూమ్‌ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి టాటా మోటార్స్ స్టేట్ హెడ్ యు. జై కుమార్ ముఖ్య అతిథిగా హాజరై షోరూమ్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు సెలెక్ట్ ఆటోమోటివ్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. విజయ్ కుమార్ రెడ్డి, సీఈఓ ఎన్. సాయికిరణ్ రెడ్డి మాట్లాడుతూ.. తమ షో రూమ్ ల అన్ని రకాల టాటా వెహికల్స్ లభిస్తాయన్నారు. హయత్ నగర్ పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో, అత్యాధునిక వసతులతో ఈ సెలెక్ట్ మోటర్స్ షోరూమ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. టాటా వాహనాల కొనుగోలుదారులకు నమ్మకమైన సేవలు, పారదర్శకమైన ధరలు, మెరుగైన కస్టమర్ సపోర్ట్ అందించడమే తమ ప్రథమ ప్రాధాన్యత అని వారు పేర్కొన్నారు స్మాల్, లైట్ కమర్షియల్ వెహికల్స్ అందుబాటులో ఉన్నాయని , ఈఎంఐ సౌకర్యం, ఎక్స్ఛేంజి సదుపాయం కూడా ఉందన్నారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడమే తమ లక్ష్యం అని తెలిపారు. పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సిబ్బంది, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవరకొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

-534 మందికి ఉచితంగా వివిధ రకాల వైద్యం ఉచితంగా మందులు అందజేత - 70 మందికి కంటి శాస్త్ర చికిత్సలకు గుర్తింపు

డిండి దేవరకొండ నీలగిరి వార్త

డిండి మండలంలోని రహమంతపూర్ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాత తూము జనార్దన్ రెడ్డి ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి అత్యంత భారీ స్పందన వచ్చిందని దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ నల్ల మాద నారాయణరెడ్డి అన్నారు . ఆదివారం గ్రామంలో మలక్పేట యశోద ఆసుపత్రి వైద్యుల చే ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి 534 మంది పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడంతో పాటు 70 మందికి కంటి శాస్త్ర చికిత్సలు చేయడానికి గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన తూము నరసింహారెడ్డి తన తండ్రి అయిన తూము రామకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్లతోపాటు ఈసీజీ, జనరల్ ఫిజీషియన్ ,ఆర్తో, ఈఎన్టి, డెంటల్ గైనకాలజిస్ట్, వైద్యులు హాజరై వైద్యం అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ లయన్ నల్ల



మాద నారాయణరెడ్డి ,లయన్స్ క్లబ్ సెక్రటరీ లకుమారపు మల్లయ్య, ట్రెజరర్ కొండూరు ఆంజనేయులు ,జెడ్ సి వనం శ్రీనివాసులు , తూము బుచ్చిరెడ్డి , తూము నరసింహారెడ్డి, గాజుల రాజేష్ తిప్పర్తి రుక్మారెడ్డి, నల్ల గాసు సత్యనారాయణ , గోవిందు కొండయ్య , చిలుకూరి కాశీనాథ్ , హారిక ,డాక్టర్ సాహితి, డాక్టర్ మల్లికార్జున రెడ్డి, ఎల్ఐసి ఏజెంట్ఎల్లయ్య, గ్రామ సర్పంచ్ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలలో విజయం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసిమెలిసి పనిచేయాలి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ గెలవడం కోసం పార్టీ నాయకులు కలిసిమెలిసి పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తండు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం ఆయన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సూర్యాపేట మున్సిపల్ ఎన్నికలలో అభ్యర్థుల ఎంపిక కోసం సినియర్ నాయకులతో కమిటీని వేయాలని తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జ్ మీనాక్ష నటరాజన్ , టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి విజ్ఞప్తి చేస్తానని అన్నారు. పార్టీ లో కనీసం ఐదారు ఏండ్ల నుండి పనిచేస్తున్న వారికి టికెట్ లు ఇవ్వాలని, ఎన్నికలకు ముందు పార్టీ లో చేరిన వారికి టికెట్ ఇవ్వవద్దని చెప్పారు. సూర్యాపేట పట్టణంలో తాను 1980 నుండి ఎన్ఎస్ యుఐ లో పనిచేశనని, సూర్యాపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా పనిచేశానని ,మార్కెట్ కమిటీ చైర్మన్ గా తాను పని చేశానని తాను చకిలం శ్రీనివాసరావు హయాంలో కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేశానని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కామారెడ్డి డిక్లరేషన్ అనుసరించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అసెంబ్లీలో తీర్మానం చేసిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ, బిజెపిలు యూటర్న్ తీసుకున్నాయని, గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్ లో వుందని అన్నారు. కానీ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున బీసీలకు సీట్లు ఇవ్వడంతో బీసీలు 42 శాతం కంటే ఎక్కువగా సర్పంచులు గెలిచారని ఆయన అన్నారు. తాను కాంగ్రెస్ పార్టీలో నలబై ఏళ్ల నుండి కీలకంగా పనిచేసిన వ్యక్తినని, తనలాంటి వాళ్ళు సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘంగా పనిచేసిన వాళ్లని కాంగ్రెస్ పార్టీ సమావేశాలకు పిలవకపోవడం భాదాకరమని అన్నారు. జిల్లా స్థాయి ప్రభుత్వ పదవులను బీసీలకు ఇవ్వలేదని ఇకముందు అయినా బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. డిసిసి అధ్యక్ష



పదవి తుంగతుర్తికి ఇచ్చినందున సూర్యాపేటలోని బీసీలకు పార్టీ పరంగా పదవులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

# శ్రీ వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో భక్తిమాల పుస్తకం ఆవిష్కరణ

నీలగిరి వార్త, సూర్యాపేట:-

భక్తులు నిత్యం భగవాన్ నామ స్మరణ చేసుకొనే విధంగా శ్రీ వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో భక్తిమాల పుస్తకం ముద్రించి ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు శ్రీ వాసవి సేవాసమితి అధ్యక్ష, కార్యదర్శులు బచ్చు పురుషోత్తం,దేవరశెట్టి నాగరాజు కోశాధి కారి సోమా ప్రవీణ్ కుమార్ లు తెలిపారు.సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత ఆలయం లో కమిటీ సభ్యులతో కలిసి పుస్తకాలను ఆవిష్కరించి భక్తులకు ఉచితంగా వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం భక్తులు పూజ గదిలో చదువుకునే విధంగా శివుడు,ఆంజనేయ స్వామి, గణపతి, అయ్యప్ప ,సాయి బాబా, సంతోషిమాత, వెంకటేశ్వర స్వామి అష్టోత్తర నామాలతో పాటు హనుమాన్ చాలీసా పారాయణం, దీపారాధన శ్లోకం, లింగాష్టకం మహాసంప దలిచ్చు మణిద్వీప వర్ణన, శ్రీ కనకధార స్తోత్రం, సిద్ధి మంగళ స్తోత్రం తో పాటు సత్యనారాయణ స్వామి హారతి, శ్రీ మహాలక్ష్మి హారతులను ఈ పుస్తకంలో ముద్రించినట్లు తెలిపారు. గతంలో సంతోషిమాత పాటలు, బతుకమ్మ పాటలు పుస్తకాలు సైతం ముద్రించి భక్తులకు ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. శ్రీ వాసవి సేవాసమితినీ సూర్యాపేట జిల్లాలో మొదటి స్థాపించి మున్ముందు ఎన్నో సామాజిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక, సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని ఆసక్తి గలవారు సభ్యులుగా చేరి సేవలు అందించవచ్చు అని తెలిపారు. త్వరలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారము అనం



తరం అనారోగ్యంతో ఉన్న పేదవారిని గుర్తించి వారికి ఉచితముగా మందులతో పాటు,పేద సరస్వతీ పుత్రులకు ఆర్థిక సహకారం అందించనున్నట్లు తెలిపారు. పుస్తక ముద్రణకు సహకరించిన భక్తులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మిరియాల సుధాకర్ ,పోతుగంటి వెంకటేశ్వర్లు, కలకోటి నరసయ్య, సవరాల సత్యనారాయణ, రాచకొండ శ్రీనివాస్, కొత్త మల్లికార్జున్, సహాయ కార్యదర్శులు సోమ సుమన్, కుంచపర్తి రాజు, బచ్చు శ్రీనివాస్, వీరవెల్లి విజయ శంకర్, మహంకాళి ప్రణీత్, కొండ అనిల్ కుమార్, బిక్కు మల్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు..

# దేవరకొండలో ఈనెల 10 11 12 న నేనావత్ అభిలాష్ నాయక్ ఛాలెంజర్ ట్రోఫీ

దేవరకొండ నీలగిరి వార్త

గ్రామీణ యువతను క్రీడల ద్వారా సమర్థవ ంతమైన నాయకత్వానికి తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో దేవరకొండ నియోజక వర్గంలో నియోజకవర్గ స్థాయి కబడ్డీ టోర్న మెంట్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. యువత శారీరకంగా, మానసి కంగా బలపడితేనే సమాజ భవిష్యత్తు సుర క్షితంగా ఉంటుందనే దృక్పథంతో ఈ టోర్నమెంట్‌ను రూపకల్పన చేసినట్లు పేర్కొన్నారు.ఈ నెల 10, 11, 12 తేదీలలో దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్ మైదానం (డిండి రోడ్) లో నిర్వహించనున్న ఈ పోటీలకు నేనావత్ అభిలాష్ నాయక్ ఛాలెంజర్ ట్రోఫీ అనే పేరును నిర్ణయించారు. ఈ టోర్నమెంట్‌లో దేవరకొండ నియోజకవర్గానికి చెందిన 8 మండలాల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి కబడ్డీ జట్లు పాల్గొననున్నాయి. యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పోరాట పటిమను పెంపొందించడంలో కబడ్డీ వంటి గ్రామీణ క్రీడలకు ప్రత్యేక స్థానం ఉందని యువ నాయకుడు నేనావత్ అభిలాష్ నాయక్ అభిప్రాయపడ్డారు. గ్రామ స్థాయిలోనే క్రీడాకారులను గుర్తించి వారికి సరైన అవకాశాలు కల్పిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చూపగల క్రీడాకారులు ఎదుగుతారని ఆయన పేర్కొన్నారు.యువతను వ్యసనాలు, తప్పుదారి నుంచి దూరం చేసి క్రీడల వైపు మళ్లించడమే తన లక్ష్యమని, ప్రతి గ్రామంలో క్రీడా సంస్కృతి బలపడాలన్నదే తన విజన్ అని అభిలాష్ నాయక్ గారు తెలిపారు. రాజకీయంతో పాటు సామాజిక బాధ్యతగా క్రీడా అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు.ఈ కార్యక్రమానికి పూర్తి మద్దతు తెలియజేస్తూ స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ యువ నాయకత్వం క్రీడా రంగంలో ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నట్లు తెలిపారు. ఇలాంటి టోర్నమెంట్లు గ్రామీణ యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే అందరు క్రీడాకారులకు ప్రత్యేక డ్రెస్‌లు, అలాగే విజేత జట్లకు నగదు ప్రోత్సాహకాలు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు.ఈ విషయాన్ని టోర్నమెంట్ నిర్వాహకులు, సీనియర్ ఫిజికల్



డైరెక్టర్ జె. చంద్రయ్య మీడియాకు తెలియజేస్తూ, నియోజకవర్గ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని క్రీడా రంగంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ద్వారా ఆరోగ్య భీమా సౌకర్యం

నీలగిరి వార్త, సూర్యాపేట:-

స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ మెరుగైన ఆరోగ్య భీమాను అందిస్తుందని, ప్రతి కుటుంబానికి ఎంతగానో ఉపయోగపడు తుందని స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ జోనల్ హెడ్ మణికంఠ, ప్రముఖ గాయకుడు, బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న, నల్లగొండ డిసిఎంఎస్ చైర్మన్ బొళ్ళ వెంకట్ రెడ్డి లు అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ సమీపంలో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఆఫీసును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అత్యవసర సమయంలో ప్రతి ఒక్కరికి ఉపయోగపడే పాలసీ ఇది ఒక్కటే అని అన్నారు. జీవితంలో ఎలాంటి సంఘటనలు జరిగిన స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ భద్రత తీసుకుంటుందని తెలిపారు. హాస్పటల్లో అయ్యే ఖర్చును ఈ ఇన్సూరెన్స్ భరిస్తుందని తెలిపారు. ఈ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ 2006లో 22 కోట్లతో ప్రారంభించి 2025 నాటికి 16 వేల కోట్ల వరకు ఇన్సూరెన్స్ జరిగిందని తెలిపారు. 2026 సంవత్సరం ముగిసే లోపు 20వేల కోట్లకు పైగా వ్యాపారం చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం జీఎస్టీ తీసివేయడం జరిగిందని అన్నారు.





స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఆఫీసును సూర్యపేట లో ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టాటా లైఫ్ మేనేజర్ వెంకట్ రెడ్డి, నలగొండ బ్రాంచ్ మేనేజర్ ప్రసాద్, రామారావు, సూర్యాపేట స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ మేనేజర్ బచ్చలకూరి విక్రమ్, పాస్టర్ దుర్గం ప్రభాకర్, దోరేపల్లి ప్రభాకర్, ఎస్ఎంలు, ఏడిఎం లు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ ఆశ్రమంలో జన్మదిన వేడుకలు

దేవరకొండ నీలగిరి వార్త

పుట్టినరోజు వేడుకలు నాలుగు గోడల మధ్యన కాకుండా నలుగురిలో జరుపుకోవాలని సంకల్పంతో దేవరకొండ పట్టణానికి చెందిన ఆర్మీ జవాన్ జక్కుల శ్రీనయ్య రాజ్యలక్ష్మలా కుమారుడు రుద్ర కృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక మహాలక్ష్మి మహిళా వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు నిర్వహించి వృద్ధులకు పండ్లు బ్రెడ్డును అందించి వారి దీవెనలు పొందారు. ఈ సందర్భంగా ఆర్మీ జవాన్ జక్కుల సీనయ్య మాట్లాడుతూ వృద్ధులు అనాథలు కారని వారిని ఆదుకొని ఆదరించాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో జక్కుల శ్రీనయ్య రాజ్యలక్ష్మి, కుమార్తె శాలిని , వృద్ధ మాతాలు తదితరులు పాల్గొన్నారు.




# లయన్స్ క్లబ్ దేవరకొండ ఆధ్వర్యంలో ఉపాధ్యాయురాలు కు సన్మానం

డిండి దేవరకొండ నీలగిరి వార్త

సావిత్రిబాయి జయంతిని ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధ్యాయ రాలు దినోత్సవాన్ని నిర్వహిస్తుందని దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ నల్లమాద నారాయణరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ లయన్ నల్ల మాద నారాయణరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన మంజులతారెడ్డి అభినందనీయురాలని తెలిపారు. ఆమె ఇదే గ్రామంలో అద్దె ఇంట్లో ఉంటూ పాఠశాలను ఎంతో అభివృద్ధి చేస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా డిండి మండలంలోని రహమంతపూర్ జడ్పీహెచ్ఎస్ జిహెచ్ఎం కొండూరు మంజులతారెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ లయన్ నల్ల మాద నారాయణరెడ్డి, సెక్రటరీ లకుమారపు మల్లయ్య, ట్రెజరర్ కొండూరు ఆంజనేయులు , జెడ్ సి వనం శ్రీనివాసులు, ఎం జె ఎఫ్ లయన్ గాజుల రాజేష్ గోవిందు కొండయ్య, తిప్పర్తి రుక్మారెడ్డి ,నల్ల గాసు సత్యనారాయణ, చిలుకూరి కాశీనాథ్, తూం బుచ్చిరెడ్డి , తూము నరసింహారెడ్డి,సర్పంచ్ రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.




# మోర శ్రీదేవి ప్రసాద్ ఆర్థిక సహాయంతో పోలీస్ స్టేషన్లో కుర్చీలు అందజేత

- మోర అభినయ్ కుమార్ జన్మదిన పురస్కరించుకొని 20 కుర్చీలు అందజేత
- అభినందించి అభినవ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సీఐ వెంకట్ రెడ్డి
- మహిళలు అన్ని రంగాలలో రాణించాలి
- లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర సేవలు అద్వితీయం
- లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర సహకారంతో రోడ్డు భద్రత వారోత్సవాలు పై అవగాహన చేస్తాం

దేవరకొండ నీలగిరి వార్త

పోలీసులు ప్రజల కోసం రాత్రనకా పగలనకా ధన మానప్రాణాలను కాపాడుతూ వారి ప్రాణాలనే పణంగా పెట్టి పనిచేసే పోలీసులను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని దేవరకొండ లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర పాస్ట్ ప్రెసిడెంట్ మోర శ్రీదేవి ప్రసాద్ అన్నారు. సోమవారం మోర శ్రీదేవి ప్రసాదుల కుమారుడు మోరా అభినయ్ కుమార్ జన్మదిన పురస్కరించుకొని దేవరకొండ పోలీస్స్టేషన్లో 20 కుర్చీలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీస్ స్టేషన్కు వచ్చేటువంటి ఫిర్యాదుదారులకు రిసెప్షన్ కౌంటర్లో కుర్చీలను అందించాలని తాను సంకల్పించుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ వెంకట్ రెడ్డి శ్రీదేవి ప్రసాదులను అభినందించి అభినవ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత మోర శ్రీదేవి ప్రసాద్, లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రెసిడెంట్ భాగ్యలక్ష్మి, జయలక్ష్మి, జయశ్రీ , యాదమ్మ, ఉష రాణి, వనజ ,పార్వతి , జెడ్ సి శ్రీనివాస్ ,రాజేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.




# అమ్మటివనిగూడెం గ్రామ సర్పంచ్ ఆడారపు హరికృష్ణకు సన్మానం

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలం అమ్మటివనిగూడెం గ్రామ సర్పంచ్ గా విజయం సాధించిన ఆడారపు హరికృష్ణ ని బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, లక్కమరపు మల్లయ్య,మండల అధ్యక్షులు పాత్లవత్ లక్ష్మణ్, పొట్ట మధు, ముదిగొండ హరిదాస్,జమీర్ బాబా, ఎర్ర విజయ్, తదితరులు తెలిపారు.



# సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా రామ్ సింగ్

దేవరకొండ నీలగిరి వార్త

సర్పంచుల ఫోరమ్ దేవరకొండ మండల అధ్యక్షులుగా మైనంపల్లి సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్.ఉపాధ్యక్షులుగా చాట్ల రమాదేవి రాములు తెలుగుపల్లి సర్పంచ్చల్లమల విజయ్ గౌడ్ తాటికోల్ సర్పంచ్ప్రధాన కార్యదర్శి ముదిగొండ శ్యామలయ్య కాసారాం సర్పంచ్సహాయ కార్యదర్శి నేనవత్ కవిత లచ్చిరామ్ నాయక్ సూర్యతండా సర్పంచ్గౌరవ అధ్యక్షులుగా వెంకటేశ్వర రావు నాగవరం . బొడ్డుపల్లి సర్పంచ్కోశాధికారి గా రత్లవత్ జగన్ నాయక్ వడిత్య తండా సర్పంచ్ఇసి సభ్యులుగా గోపాల్ నాయక్.గణ్య నాయక్ తండా సర్పంచ్నేనవత్ భీముడు నాయక్ వెంకట్ తండా సర్పంచ్పల్లా శ్రీకాంత్ రెడ్డి పడమటి పల్లి సర్పంచ్కోన్ రెడ్డి శ్రీను కొండ భీమనపల్లి సర్పంచ్వడిత్య పద్మ బాలరాజు శేరిపల్లి సర్పంచ్ముంత విజయలక్ష్మి మల్లేష్ సర్పంచ్ ముదిగొండపాత్లవత్ భారతి ధర్మ సర్పంచ్ పాత్లవత్ తండా పి గార్లను నేడు దేవరకొండ పట్టణంలోని స్పోర్ట్స్ భవన్ నందు అందరూ సర్పంచుల సమక్షంలో అందరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# సంక్షమ షెడ్యూలు కులముల సంక్షమ విద్యార్థులకు ఘనంగా గాలిపటాల పండగ

- రంగురంగుల గాలిపటాలు ఎగరవేసి ఆనందాల మధ్య జరుపుకున్న విద్యార్థులు
- పర్యవేక్షించిన హెచ్ డబ్ల్యు ఓ సిబ్బంది
- గాలిపటాలు ఎగరవేసిన డిండి ఎస్సీ సంక్షమ అభివృద్ధి బాలుర వసతిగృహం విద్యార్థులు

**డిండి దేవరకొండ నీలగిరి వార్త**

సంక్రాంతి పండుగ వస్తుందంటే విద్యార్థులలో గాలిపటాల సందడి మొదలై ఎప్పుడెప్పుడు గాలిపటాలు ఎగురవేద్దామన్న నిరీక్షణలో ఎదురు చూస్తూ ఉంటారు. సంక్రాంతి సెలవులకు ముందు సంక్షమ వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు సరిగ్గా ఆ సమయంలోనే విద్యార్థులకు రంగురంగుల గాలిపటాలను ఎగురవేసే పండగను ప్రభుత్వం చేపట్టింది. ఇందులో భాగంగా షెడ్యూలు కులముల సంక్షమ అభివృద్ధి శాఖ బాలుర వసతిగృహం డిండి విద్యార్థులు ఆదివారం ప్రభుత్వ ఆదేశాలనుసారం గాలిపటాల పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వసతిగృహ హెచ్ డబ్ల్యు ఓ మరియు సిబ్బంది ఆధ్వర్యంలో స్థానిక డిండి హై స్కూల్ గ్రౌండ్ జూనియర్ కళాశాల గ్రౌండ్లలో గాలిపటాలు ఎగురవేసి వాళ్ళ ఆనందాలకు అవధులు లేకుండా అందమైన గాలిపటాల పండుగలను ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో హెచ్ డబ్ల్యు ఓ నాగరాజు మరియు సిబ్బంది పాల్గొని విద్యార్థులకు సంక్రాంతి గాలిపటాల పండగను ముందస్తు తెలిపి జరుపుకున్నారు.




# ఆర్టిస్ట్ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తాం

- నూతన అధ్యక్షుడు గా గోవర్ధన్ (గోవర్ధన ఆర్ట్స్)..
- ప్రధాన కార్యదర్శిగా భవాని ఆర్ట్స్ (లక్ష్మణ్)

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట ఆర్టిస్ట్ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు గోవర్ధన్ (గోవర్ధన ఆర్ట్స్)..ప్రధాన కార్యదర్శి భవాని ఆర్ట్స్ (లక్ష్మణ్) అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని మిర్చి యార్డులో ఆర్టిస్ట్ యూనియన్ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో వారు గెలుపొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎల్లవేళలా ఆర్టిస్టులు అందరికీ అందుబాటులో ఉంటానని అన్నారు. అసోసియేషన్ సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన అండగా ఉంటానని వారు పేర్కొన్నారు. సభ్యులు అందరూ యూనియన్ నియమ నిబంధనలకు లోబడి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మనోఆర్ట్స్, ఉపాధ్యక్షులు విష్ణు, శేఖర్, భానుఎలక్షన్ కమిటీ మెంబర్స్ భాస్కర్, మన్సూర్, ఖదీర్, వాసు, సత్యం, రాజు, గౌరవ అధ్యక్షులు పవన్, మాజీ అధ్యక్షులు శ్రీను, సీనియర్ ఆర్టిస్టులు రఘు,ప్రసన్న, లతీఫ్ , ఆలీ , సీతారాములు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పట్టణం లో ర్యాలి నిర్వహించారు. పటాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.



# డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ డిటిఎఫ్ 2026 డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిటిఎఫ్ 2026 డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ డిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి సంబంధించి డైరీలు మరియు క్యాలెండర్లను వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించడం జరిగింది జిల్లా శాఖ తరపున ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ని కలిసి ఉపాధ్యాయ విద్యారంగానికి సంబంధించి

**క్రింది సమస్యలను వెంటనే పరిష్కరించ వలసిందిగా ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వాన్ని కోరనైనది**

1. 2010 కి ముందు నియామకం కాబడిన ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి పూర్తి మినహాయింపు ఇవ్వాలి. 2. ఉపాధ్యాయ ఉద్యోగులకు రావలసిన 6 డిఏ లను వెంటనే మంజూరు చేయాలి. 3. పిఆర్సి ని వెంటనే అమలు చేయాలి. 4. విద్యా కమిషన్ సూచించిన సిఫార్సులను వెంటనే అమలు చేయాలి 5. ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలి. 6. పదవీ విరమణ పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్ ను వెంటనే మంజూరు చేయాలి. 7. డీఎస్సీ 2008 ద్వారా నియామకం కాపాడిన కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి. 8. 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు కోర్ట్ తీర్పు ను అనుసరించి పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయడం పై సమస్యలను గౌరవ ఎమ్మెల్యే 20 నిమిషాలకు పైగా సమయాన్ని వెచ్చించి ఎంత ఓపికతో విని సమస్యలను గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల అధ్యక్షుడు అవురం సుధాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వంగ తిరుపతి, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు బూర సదానందం, జిల్లా పూర్వ అధ్యక్షులు ఐల్నేని రాజేశ్వరరావు, దొంతుల శ్రీహరి జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్ ,మంగళగిరి చక్రపాణి, ఆడెపు గణేష్ గుండబోయిన శ్రీనివాస్, నిజానపు పర్షరాములు, పోతు దేవయ్య, గడప రఘుపతిరావు లక్ష్మనారాయణ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మెడిచెలిమెల దశరథం గుడిమల్ల సురేష్ మెట్ట మహేష్ వెంగల శ్రీనివాస్, ములుకుంట్ల శ్రీనివాస్, రమేష్, విష్ణు ప్రసాద్, కొప్పు శ్రీధర్ ఈగ శ్రీనివాస్ చంద్రశేఖర్ సాగర్ మొదలవారు పాల్గొన్నారు





# జనవరి 18 వ తేదిన ఖమ్మం లో జరిగే సిపిఐ పార్టీ శతజయంతి బహిరంగ సభను జయప్రదం చేయాలి

- సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

జనవరి 18 తేదీన ఖమ్మంలో జరిగే సిపిఐ పార్టీ శతజయంతి బహిరంగ సభను జయప్రదం చేయాలని సూర్యాపేట జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ ధర్మ భిక్షం భవన్ లో జరిగిన సూర్యాపేట పట్టణ కౌన్సిల్ మరియు చివ్వెంల మండల కౌన్సిల్ సమావేశం చివ్వెంల మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాము అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన పాల్గొని మాట్లాడుతూ సూర్యాపేట పట్టణం నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు తరలించాలని పిలుపునిచ్చారు. గ్రామాల నుండి జన సమీకరణ చేయాలని అన్నారు. శతజయంతి బహిరంగ సభను జయప్రదం చేయడానికి పట్టణంలో ప్రధాన కూడళ్ల వద్ద కమ్యూనిస్టు అమరవీరుల చిత్ర పటాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని కళా జాతలతో ప్రచారం చేయాలని ఆటో లతో మైకుల ద్వారా పట్టణంలో , గ్రామాలలో ప్రచారం చేయాలని అన్నారు. శత జయంతి బహిరంగ మహాసభకు సహకరించవలసిందిగా సూర్యాపేట పట్టణంలోని విద్యాసంస్థలు కార్యాలయాల్లో పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని తీర్మానం చేశారు. పార్టీ సభ్యత్వం సేకరణ కార్యక్రమం వేగవంతం చేయాలని, వామపక్ష భావజాలం గల యువతను పార్టీలో చేర్పించాలని అన్నారు. పార్టీ అనుబంధ సంఘాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా లో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో సిపిఐ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఆరు గ్రామ పంచాయతిలలో సర్పంచులుగా విజయం సాధించారని, ఇదే స్ఫూర్తి తో రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో పోటీ కి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, పట్టణ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్, దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, గుగులోతు రాజారాం, రేగటి లింగయ్య, పెంద్ర కృష్ణ, ఏడెల్లి శ్రీకాంత్, శ్రీనివాస్, దేశగాని హేమలత, తాళ్ల సైదులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘర్ వాపసీ కింద వచ్చిన పద్మశాలి కుటుంబాలను ఆదుకోవాలని

- ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్యే నాగరాజు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



వర్ధన్నపేట నియోజకవర్గంలో పద్మశాలి కులస్తులు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లకుండా వారికి భరోసా కల్పించాలనే సదుద్దేశంతో, అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఘర్ వాపసీ పథకం కింద మడికొండ శివారులో టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేసి అనేకమంది పద్మశాలి కుటుంబాలకు స్థలాలు కేటాయించి అన్ని విధాల ప్రోత్సాహం అందించారు. కానీ గత 15 సంవత్సరాలుగా టెక్స్టైల్ పార్క్‌లోని పద్మశాలి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా పవర్ వీవ్‌లకు నిరంతర విద్యుత్ సరఫరా లేకపోవడం వల్ల వారి జీవనోపాధి దెబ్బతింటోంది. ఈ సమస్యలను అసెంబ్లీ వేదికగా లేవనెత్తి, సంబంధిత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లాలని కోరిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. ఈ సందర్భంగా అసెంబ్లీ వేదికగా ఘర్ వాపసీ కింద వచ్చిన పద్మశాలి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలి

- జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మున్సిపల్ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఒక్కో వార్డు వారీగా ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలని అన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా ముసాయిదా జాబితాను ప్రదర్శించాలని, అభ్యంతరాలను స్వీకరించి సకాలంలో వాటిని పరిష్కరించాలని, జనవరి 10వ తేదీన తుది ఓటరు జాబితా వెలువరించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలను క్షత్రస్థాయిలో సందర్శించి, సదుపాయాలను పరిశీలించాలని అన్నారు. అవసరమైన చోట కనీస సౌకర్యాలు కల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్, ర్యాంపు వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటించాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని గుర్తించి, శిక్షణ తరగతుల నిర్వహణకు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా అప్రమత్తతతో ఎన్నికల విధులను నిర్వర్తించాలని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. నోడల్ ఆఫీసర్లుగా నియమించబడ్డ అధికారులు తమతమ విధులను సక్రమంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లాలోని ఆర్డీవోలు, నాలుగు మున్సిపాలిటీల అధికారులతో సమీక్షస్తూ ఇందిరమ్మ ఇండ్లు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన ( అర్బన్), వీధి కుక్కల నియంత్రణ , శానిటేషన్, ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్, టాక్స్ కలెక్షన్ తదితర అంశాల పై రివ్యూ నిర్వహించి పురోగతి పై ఆరా తీశారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ మధు మోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, సీఈఓ చందర్, ఎల్లారెడ్డి, కామారెడ్డి ఆర్డీవోలు పార్థ సింహ రెడ్డి, వీణ, కామారెడ్డి,,బాన్సువాడ, ఎల్లారెడ్డి, బిచ్కుంద మున్సిపల్ కమిషనర్లు టౌన్ ప్లానింగ్ అధికారులు, మేనేజర్లు, రెవెన్యూ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




# వరంగల్ బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థి ఆత్మహత్య

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



మామునూరులోని అద్దె గదిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న వంశీ వర్మ. వాగ్దేవి కళాశాలలో బీ టెక్ ఫైనల్ ఇయర్



చదువుతున్న మృతుడు. పెద్దపల్లి జిల్లాకు చెందిన వంశీ వర్మ న్యూ ఇయర్ కోసం వెళ్లి రెండు రోజుల క్రితం వచ్చినట్లు సమాచారం. సూసైడ్ కి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

# వరంగల్ జిల్లా బిజెపి సంస్థ జిల్లా కన్వీనర్ గా ఈ. రఘునారెడ్డి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



బీజేపీ వరంగల్ జిల్లా పార్టీ సంస్థాగత జిల్లా కన్వీనర్ గా ఎరుకల రఘునారెడ్డి నియమించారు. ఈ సందర్భంగా రఘునారెడ్డి మాట్లాడుతూ నాపై నా మ్మకం తో పార్టీకి సేవ చేసే అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్ జీ కి, కేంద్రమంత్రి జీ.కిషన్ రెడ్డి, బండి సంజయ్ అన్న, వరంగల్ జిల్లా ఇంచార్జి కొండపల్లి శ్రీధర్ రెడ్డి నన్ను వెన్నుతట్టి ప్రోత్సహిస్తూ ముందుకు నడిపిస్తున్న యువ నాయకులు వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, డా వి వెంకటరమణ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు బీజేపీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలుఅందరి సహకారంతో పార్టీని బూత్ స్థాయి నుండి పటిష్ట పరిచి, వరంగల్ జిల్లా లో కాషాయ జెండా ఎగిరేలా పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తాను, పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఒక ప్రకటన లో తెలిపారు.

# తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో లో ఉత్తమ పనితీరు కనబరిచిన సిబ్బందికి సన్మానం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో టీజీసీసబ్ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి త్రైమాసికంలో ఉత్తమ పనితీరు కనబరిచిన సైబర్ వారియర్లను ప్రోత్సహిస్తూ ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించింది. మూడో నాల్గో త్రైమాసికాల్లో రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన సైబర్ వారియర్లు, టీజీసీసబ్ ప్రధాన కార్యాలయ సిబ్బంది సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లకు చెందిన సిబ్బందిని ఎన్ సి ఆర్ పి పిటిషన్ల పరిష్కారం, రిఫండ్ ఆదేశాల అమలు, సైబర్ అవగాహన కార్యక్రమాలు, పిటి వారంట్ల అమలు, సైబర్ నేరాల దర్యాప్తు, డేటా విశ్లేషణ మరియు 1930 కాల్ సెంటర్ సేవలలో చేసిన విశిష్ట కృషికి గాను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బి. శివధర్ రెడ్డి, ఐపీఎస్, డీజీపీ, తెలంగాణ చేతుల మీదుగా సైబర్ వారియర్లకు గౌరవ పురస్కారాలు అందజేయగా, శిఖా గోయల్, ఐపీఎస్, డైరెక్టర్, టి జి సి ఎస్ బి హర్షవర్ధన్, ఐపీఎస్, ఎస్పీ సిఎస్, ఏ, టి జి సి ఎస్ బి సాయి శ్రీ, ఎస్పీ ( సిసి ), టి జి సి ఎస్ బి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. సైబర్ నేరాలపై పోరాటంలో ముందుండి పనిచేస్తున్న అధికారుల కృషిని గుర్తించడం, సాంకేతిక నైపుణ్యం, వేగం సమన్వయంతో కూడిన ఆధునిక పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయడం ఈ సన్మాన కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం.



# అందరివాడుకు ఆత్మీయ సన్మానం

- ఆర్యవైశ్య మహాసభ వేదికగా సేవా సంకల్పం
- టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తికి సత్కారం

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 5,**

స్థానిక గుట్టల బజార్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయం ప్రాంగణంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా కార్యవర్గ సమావేశం, అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి ఆర్యవైశ్య సమాజానికి చెందిన నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి రావడంతో సభకు విశేష ప్రాధాన్యత లభించింది. ఐక్యతే బలమనే భావన సమావేశమంతా ప్రతిధ్వనించింది. సమావేశంలో ఇటీవల ఎన్నికైన గ్రామపంచాయతీ ఆర్యవైశ్య చైర్మన్లు, వార్డు సభ్యులు, చాంబర్ ఆఫ్ కామర్స్, జూబ్లీ క్లబ్, వివిధ దేవాలయాల పాలకవర్గాలకు ఎన్నికైన ఆర్యవైశ్య ప్రతినిధులను వేదికపై ఘనంగా సత్కరించారు. బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ప్రయోజనాలకంటే సమాజ హితానికే ప్రాధాన్యం ఇవ్వాలని, సమిష్టి కృషితోనే ఆర్యవైశ్య సమాజానికి గౌరవం పెరుగుతుందని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్ ఎ హెచ్-2843) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు టి. సంతోష్ చక్రవర్తిను ఆహ్వానించి, ఃఅందరి వాడుః గా గుర్తింపు పొందిన ఆయనను సభ వేదికపై ఆత్మీయంగా ఘన సన్మానం చేశారు. నిష్పక్షపాత జర్నలిజంతో ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకువస్తూ సమాజానికి స్వరంగా నిలుస్తున్న ఆయన సేవలను కొనియాడుతూ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. బాధ్యతాయుతమైన మీడియా ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలుస్తుందని నాయకులు స్పష్టం చేశారు. అనంతరం ఆర్యవైశ్య మహాసభ భవిష్యత్ కార్యాచరణపై కీలక చర్చలు జరిపారు. సేవా కార్యక్రమాల విస్తరణ, యువతను సంఘ కార్యకలాపాల్లో భాగస్వామ్యం చేయడం, సాంస్కృతిక విలువల పరిరక్షణ, దేవాలయాల అభివృద్ధి వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటూ సమాజ శ్రేయస్సే లక్ష్యంగా ముందుకు సాగాలని తీర్మానించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మండలాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, మహిళా విభాగం నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.



# ఈనెల 11 నుంచి 15 వరకు కాజీపేట రైల్వే స్టేషన్లో అట్టా సంగ

## - 58వ జాతీయస్థాయి ఖో ఖో పోటీలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

29 రాష్ట్రాల నుంచి 79 జట్ల హాజరు. హాజరుకానున్న 2000 మంది క్రీడాకారులు,టెక్నికల్ అఫీషియల్స్, అధికారులు. ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి. భారత ఖోఖో ఫెడరేషన్ సౌజన్యంతో తెలంగాణ ఖోఖో ఆఅసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు ఐదు రోజులపాటు కాజీపేటలోని రైల్వే స్టేడియంలో అట్టహాసంగా 58వ జాతీయ స్థాయి ఖో ఖో పోటీలను నిర్వహించ నున్నామని తెలంగాణ రాష్ట్ర ఖోఖో సంఘ అధ్యక్షులు,రాష్ట్ర ఆయిల్ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. కాజీపేట రైల్వే స్టేడియంలో సోమవారం నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి నాతీ కృష్ణమూర్తి తో కలిసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొట్ట మొదటిసారిగా నిర్వహిస్తున్న జాతీయస్థాయి సీనియర్స్ మహిళలు పురుషుల ఖోఖో పోటీలలో దేశంలోని 29 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు రైల్వే,ఎయిర్పోర్ట్ అథారిటీ,ఆల్ ఇండియా పోలీస్,కేంద్ర బెటాలియన్స్ నుంచి 40 పురుషుల జట్లు 39 మహిళల జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ పోటీలను ఘనంగా నిర్వహించేందుకు రైల్వే స్టేడియంలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పోటీలను పగలు రాత్రి నిర్వహించేందుకు గాను భారీ ఎత్తున ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే కోకోకిల ప్రపంచ స్థాయి క్రీడగా మారిందని ఈ గ్రామీణ క్రీడ ఇప్పుడు మ్యాట్లపైకి వచ్చిందన్నారు. ఈ పోటీలను మ్యాట్లపై నిర్వహించేందుకు గాను 4 సింథటిక్ కోర్టులను,2 క్లే కోర్టులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులతో పాటు అధికారులు అందరికీ కూడా 7 రోజుల పాటు ఉచిత భోజన వసతి సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మహిళా క్రీడాకారులకు రామన్ హై స్కూల్,ఎం జె పి హై స్కూల్,నారాయణ జూనియర్ కళాశాల,అక్షర హై స్కూల్ లలో పురుష క్రీడాకారులకు తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాల,మాస్టర్ జి ఉన్నత పాఠశాల,బిషప్ బి వేట హై స్కూల్, రామప్ప పోలీస్ అకాడమీ,రైల్వే ట్రైనింగ్ సెంటర్,జెఎన్ఎస్ హనుమకొండ, రామప్ప ఇంజనీరింగ్ కళాశాలలో వసతి ఏర్పాటు చేశామన్నారు. అలాగే వివిధ రాష్ట్రాల నుంచి హాజరవుతున్న రాష్ట్ర సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు,ఫెడరేషన్ సభ్యులకు హరిత,ల్యాండ్ మార్క్,ఆఫీసర్స్ క్లబ్,రైల్వే గెస్ట్ హౌస్ లలో వసతి ఏర్పాటు చేశామన్నారు. అలాగే ఈనెల 11వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు పోటీలను ఘనంగా ప్రారంభించనున్నామన్నారు.

ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యేందుకుఅవకాశాలున్నాయన్నారు. ఈ పోటీలను ఘనంగా నిర్వహించేందుకు తోడ్పాటు అందిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర జూడో అసోసియేషన్ అధ్యక్షులు కైలాస్ యాదవ్,పోటీల నిర్వహణ కమిటీ ప్రధాన కార్యదర్శి,జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోట శ్యాంప్రసాద్,జిల్లా ఖోఖో సంఘ ఉపాధ్యక్షులు కుసుమ సదానందం,సంయుక్త కార్యదర్శి. ఎం రమణ,రాజారపు రమేష్, శ్రీనివాస్, తెలంగాణ ఖోఖో సంఘ రెఫ్రిజ్ బోర్డ్ కన్వీనర్ వి సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# వారసత్వ భూమి ఆక్రమణకు కుట్ర

- కట్టుకుంటున్న ఇంటిని కూల్చేందుకు యత్నం
- ఎవ్వరూ సహకరించొద్దంటూ హుకుం జారీ
- మీడియా సమావేశంలో న్యాయం చేయాలని వేడుకున్న వృద్ధురాలు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 5:**

నానమ్మ, తాతయ్యల నుండి వారసత్వంగా వచ్చిన ఇంటి స్థలాన్ని ఆక్రమించుకునేందుకు మంత్రి అనుచరులని చెప్పుకుంటున్న కొంతమంది బెదిరింపులకు గురిచేస్తున్నారని, కట్టుకుంటున్న ఇంటిని కూల్చేందుకు ప్రయత్నించారని, వారి నుండి తనను కాపాడి న్యాయం చేయాలని వైరా పట్టణంలోని బ్రాహ్మణపల్లికి చెందిన వృద్ధురాలు కిలారు పద్మజ కోరారు. సోమవారం ఖమ్మంలోని ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె తన ఆవేదనను వ్యక్తం చేశారు. బ్రాహ్మణపల్లిలోని సర్వే నెంబర్ 1లో 963 చదరపు గజాలుండగా అందులో వారసత్వంగా, కోర్టు ద్వారా 465 చదరపు గజాల ఇంటి స్థలం వచ్చిందని తెలిపారు. ఆ స్థలాన్ని నా కూతురు మద్దిపాటి చంద్రలేఖకు పసుపు కుంకుమ కింద బహుమతిగా రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చానని తెలిపారు. 2024, జూలై 25న పణితి సైదులు, వడ్డాణపు రాంబాబు, పోటు మధుసూదన్‌రావు, గాదె రమేష్‌రెడ్డి, వడ్డాణపు శ్రీను, చెరుకూరి కోటేశ్వరరావు, ఏవురు సామ్రాజ్యం, ఆమె అల్లుడు వాసు తదితరులు కలిసి మూకుమ్మడిగా నా కూతురుకిచ్చిన స్థలాన్ని ఆక్రమించి ప్లాట్లుగా చేసి విక్రయిస్తున్న సమాచారం తెలుసుకున్న తాము వచ్చి అడ్డుకున్నామని, తర్వాత కాంపౌండింగ్ చేసుకుని ఇంటి నిర్మాణం చేపట్టామని తెలిపారు. మళ్లీ 2024 సెప్టెంబర్ 2న పైన పేర్కొన్న వ్యక్తులు తమ ఇంటి నిర్మాణాన్ని నిలిపివేయాలంటూ తమపై దాడి చేయగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. కొంత




పైసలు ఇచ్చి తమను స్థలం నుండి తరివేయాలని చూస్తున్నారని, బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వారి నుండి కాపాడాలంటూ గ్రీవెన్స్‌డేలో, పోలీస్ కమిషన్‌కు సోమవారం వినతిపత్రం ఇచ్చామని తెలిపారు. బెదిరింపులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు.

# తెలంగాణ రాష్ట్ర స్థాయి జూడో పోటీలు

- పేదరికం క్రీడలకు ఎప్పటికీ అడ్డు కాదు.
- ప్రభుత్వం అందిస్తున్న క్రీడా కోటను క్రీడాకారులు సద్వినియోగపరుచుకోవాలి.
- క్రీడతో పాటు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయి శిఖరాల్లో ఉండాలి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ వారి ఆదేశానుసారం వరంగల్ జిల్లా అండర్ 19 బాల బాలికల జూడో క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి కార్యక్రమం ఉమ్మడి వరంగల్ జిల్లా అండర్ 19 కార్యదర్శి నల్ల శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించబడింది. ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి డాక్టర్ శ్రీధర్ హాజరై క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ పేదరికం క్రీడలకు అడ్డుకాదని, క్రీడల్లో ప్రతిభ ఉంటే ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరవచ్చున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న 2 శాతం క్రీడా కోటా రిజర్వేషన్‌ను వినియోగించుకొని క్రీడలతో పాటు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. జూడో క్రీడ శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తుందని, ఇది ఒక ముఖ్యమైన ఆత్మరక్షణ క్రీడగా బాల బాలికలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. గెలుపోటములు సహజమని, గెలిచిన వారు అహంకారానికి లోనుకాకుండా మరింత అభివృద్ధికి కృషి చేయాలని, ఓడిన వారు నిరుత్సాహానికి గురికాకుండా భవిష్యత్తులో విజయానికి సిద్ధమవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూడో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కోశాధికారి న్యూఢిల్లీ ఒ తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం అధ్యక్షులు కైలాష్ యాదవ్, వరంగల్ జిల్లా క్రీడా మండలి అధికారి అనిల్ కుమార్, మాజీ అండర్ 19 కార్యదర్శులు డాక్టర్ కోట సతీష్, డాక్టర్ గోపి, టోర్నమెంట్ అబ్జర్వర్లు రామయ్య అనిత, పేట అసోసియేషన్ కార్యదర్శి రఘువీర్, తెలంగాణ రాష్ట్ర జూడో అసోసియేషన్ జూడో సంఘం బాధ్యులు దుపాకి సంతోష్ కుమార్, ఎన్. నాగరాజు, సిహెచ్. రాము, బి. సాయిరాం యాదవ్, కె. కిరణ్ కుమార్, ఎస్.కె. పర్వీజ్, బి. రవి, హసన్ అలీ బౌజీర్, రాజు, కుమార్, ఎం.దర్శిత్ నాయక్, బి.జయదీప్ తదితరులు, క్రీడాభిమానులు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు. జూడో సంఘం ప్రతినిధులు, సీనియర్ క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.



## నారా భువనేశ్వరి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆరెగూడెం గ్రామ సర్పంచ్ వడ్డే విశాల

**నీలగిరి వార్త నెలకిందపల్లి మండలం...**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ఆరెగూడెం గ్రామ సర్పంచ్ వడ్డే విశాల హైద్రాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వడ్డే విశాల (విజయ్) నారా భువనేశ్వరి కి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు..



# కట్టైకోలకు ప్రపంచ తెలుగు మహాసభలలో సత్కారం

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 5:**

ఆంధ్రసారస్వత పరిషత్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరులోని అమరావతిలో 3 వ ప్రపంచ తెలుగు మహాసభలను ఘనంగా నిర్వహించారు. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ నేతృత్వంలో జరిగిన ఈ సభలకు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక తదితర రాష్ట్రాల నుండి ఇతర దేశాల నుండి ప్రతినిధులు ఈ సభలలో పాల్గొన్నారు. కంచమ్మేళనాలు సదస్సులు పలు సాహితీ ప్రక్రియల పరిచయాల తో పాటు అనేక కళారూపాలను ఈ సభలలో ప్రదర్శించారు. ముగింపు రోజైన సోమవారం సభా ప్రాంగణంలోని జాషువా కరుణశ్రీ వేదికపై కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కవి సమ్మేళనంలో కట్టైకోల చిన నరసయ్య పాల్గొని తన కవితా గానం ఆలపించారు. అనంతరం కవి సమ్మేళనం నిర్వాహకులు కలిమిశ్రీ,, కొల్లి రమావతి, రాజేష్ తదితరులు కట్టైకోలకు మెడల్ ధరింపచేసి ప్రశంసా పత్రం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయనను అభినందించారు.




# వరంగల్ జిల్లా భూకొల తదారుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జిల్లా అనుమతి పొందిన భూకొలతదారుల 2025 సంఘం ఎన్నికలు న్యాయ సలహాదారులు గోనె విజయ్ రెడ్డి, బర్ల పూర్ణచందర్ పర్యవేక్షణలో రంగాసైపేట లో ఓ కార్యాలయలం లో జనవరి నాలుగో తేదీ రాత్రి జరిగాయి. నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా దేవునూరి రాజు, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా రంగు శివ, ఉపాధ్యక్షుడిగా జినికిరి రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా గజవెల్లి ప్రదీప్, వరంగల్ విభాగం సమన్వయకర్తగా మామిడాల సాయి రామ్ ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా బొమ్మెర రమ, మరుపట్ల ఏకాంబరం, కోశాధికారిగా ధర్మసోత్ కిరణ్, సలహాదారుగా ఆవునూరి శివ కుమార్, మహిళా విభాగం సమన్వయకర్తగా బలుగురి దీపిక, నర్సంపేట విభాగం సమన్వయకర్తగా పెంతల విష్ణు ఏకగ్రీవంగా ఎన్నికవగా, పదమూడు మండలాలకు పదమూడు మంది సమన్వయకర్తలు బాధ్యతలు స్వీకరించారు. ఎన్నిక అనంతరం దేవునూరి రాజు మాట్లాడుతూ త్వరలో డెబ్బై గ్రామాల్లో పునః భూకొలతలు నిర్వహిస్తామని, ప్రభుత్వం తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతాయుతంగా పనిచేస్తామని తెలిపారు. సభ్యులందరూ ఐకమత్యంతో సాగుతూ భూకొలతదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# యువత పెడదారి ప్రేమలు మోసాలు మాదక ద్రావ్యాలు.సైబర్ నేరాలు. ఆన్లైన్ గెమింగ్స్.రోడ్డు ప్రమాదలపై అవగాహన కార్యక్రమం.

నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి

కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ .ఎం.రాజేష్ చంద్ర ఐపీస్.గారి ఆదేశానుసారంలి కామారెడ్డి జిల్లా పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం ఎల్లారెడ్డి సబ్-ఇన్స్పెక్టర్ శ్రీ.మహేష్ ఆధ్వర్యంలో సైబర్ నేరాల టోల్ ఫ్రీ నం.1930లి షి టీమ్స్ టోల్ ఫ్రీ నం.8712686094 అత్యవసర సమయంలో డైల్. 100 కాల్ చేయాలని డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ఫోన్ డ్రైవింగ్,మాదకద్రవ్యాలు గంజాయి డ్రగ్స్ సేవించి యువత పెడదారి మహిళలు చిన్న పిల్లలపై జరుగు లైంగిక నేరాలు బాల్య వివాహాలు మరియులి సేల్ ఫోన్స్ యూట్యూబ్.ఇంస్టాగ్రామ్ ఫేస్ బుక్ సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని తల్లి తండ్రులు చెప్పినట్టు వినాలని వారిని గౌరవ వించాలనిలిలిపోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్.రామంచ తిరుపతి యు.శేషరావు పీసీ. సాయిలు పాటలు మాటల ద్వారా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించి కార్యక్రమం విజవంతం చేయడమైనది ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ మహమ్మద్ రఫత్ మరియు ఉపాధ్యాయ బృందం బ్లూ కోట్స్ సిబ్బంది పాల్గొన్నారు.




# చందుర్తి మండల ఆర్ఎంపి పిఎంపి యూనియన్ ఆధ్వర్యంలో సర్పంచ్ చిలుక బాబు కు సన్మానం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలో ఆర్ఎంపి పిఎంపి యూనియన్ ఆద్వర్యంలో అనంతపల్లి డాక్టర్ చిలుక బాబు సర్పంచ్ ను సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ ఆర్ఎంపీ డాక్టర్లలో సర్పంచ్ గెలవడానికి స్వాగతిస్తూ శుభాకాంక్షలు తెలిపారు మరియు శాలువతో సన్మానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షలు కాంతారావు ఉపాధ్యక్షడు ఇస్మాయిల్ కార్యదర్శి సతీష్ రాజలింగం, శంకర్ నారాయణ, చందుర్తి ఉపసర్పంచ్ బత్తుల క్రాంతి, పద్మ రెడ్డి, చందుర్తి మండలం 19 గ్రాములు ఆర్ఎంపి వైద్యులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియా జేయడం జరిగింది.





# వేములవాడ రాజన్న భీమన్న సన్నిది లో ప్రారంభమైన శివదీక్షలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణలోనే ప్రసిద్ద పుణ్యక్షత్రం అయిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన భీమేశ్వర ఆలయంలో శివ దీక్షలు ప్రారంభమయ్యాయి. శివ స్వాముల ఓం నమశ్శివాయ నామస్మరణతో ఆలయం మార్మోగింది ఆలయంలోని అభిషేక మండపంలో ఆలయ అర్చకులు అధ్వర్వంలో దాదాపు 200 మంది శివ భక్తులు శివుడి మాలధారణ ధరించారు. నుదుటన, విభూతి కుంకుమ ధరించిన శివ స్వాములకు అర్చకులు రుద్రాక్ష శివమాల ధారణ వేశారు. ప్రతి యేట శివరాత్రి ముందు శివుడి మలధారణ చేసి, శివరాత్రి నాడు లింగొద్భవ సమయంలో మాల విరమణ చేస్తారు. అయితే దాదాపు 32 సంవత్సరాల నుండి వేములవాడ రాజన్న క్షత్రంలో ప్రతియేటా శివుడి మాల వేసుకోవడం అనవాయితీగా వస్తుంది. మానవుడు భగవత్ దీక్ష కలిగియుంటే అరిష్టాలు తొలిగి, సిరి సంపదలు, సుఖ సంతోషాలు కల్గుతాయని భక్తుల విశ్వాసం. దీక్షల్లో అత్యుత్తమైనది శివ దీక్ష, లయకారుడైనా శివుడిని రూపం ధరిస్తే మోక్షం కల్గుతుందని భక్తుల నమ్మకం. అందుకే శుభకరుడైన మహశివుడిని భక్తులు కొలుస్తారు.






# వైభవంగా సంకష్టహరచతుర్ధీపూజామహోత్సవము

-తేది:06-01-2026

-మంగళవారము

-చంద్రోదయ సమయం రాత్రి

-8:34ని లకు

- బ్ర.శ్రీ గంగవరం విజయాంజనేయ శర్మ గురుదంపతుల ఆశీస్సులతో.

ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త.....

కామారెడ్డి పట్టణ కేంద్రంలో పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీ శ్రీ సంకష్టహర మహాగణపతి దేవాలయంలో ధార్మిక, ఆధ్యాత్మిక భక్తమహాశయులందరికి సవినయముగా తెలియజేయునది ఏమనగా తెలంగాణ కాణిపాక వరసిద్ధి వినాయకుడిగా భక్తులందరిచేత కొలువబడుతున్న మన కామారెడ్డి పట్టణము పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీలో కొలువైన శ్రీ సంకష్టహరమహాగణపతి క్షత్రములో నేడు తేది:06-01-2026 మంగళవారము రోజున శ్రీ విశ్వావసు నామ సంవత్సర పౌష్య మాస అంగారకసంకష్టహరచతుర్ధిని పురస్కరించుకొని ఉదయము 7 గంటల నుండి మధ్యాహ్నము 1 గంట వరకు మరియు సాయంకాలము 6 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు శ్రీ సంకష్టహర మహాగణపతి స్వామి వారి ప్రీత్యర్థం సకల జీవుల శ్రేయస్సును కోరి స్వామి వారికి విశేష ఫలపంచామృ తాభిషేకము, షోడశోపచారపూజ, గణపతి హవనము,మహామంగళనీరాజనము,మంత్రపుష్పము,వేదాశీర్వచనము.తీర్థము,అన్నప్రసాద వితరణ ఆలయ కమిటి,శ్రీ భవానీ సమేత తారా గ్రహమండలేశ్వర స్వామి మహిళా సేవా సమితి వారి సంపూర్ణ సహకారముతో అత్యంత ఘనంగా జరుగును.ఇట్టి కార్యక్రమములో భక్తాగ్రేసరులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సంకష్టహరమహాగణపతి స్వామి వారి ఆశీస్సులు పొందగలరని మాయొక్క సవినయ ప్రార్థన.

గమనిక:

1.రేపు ఉదయము నుండి రాత్రి వరకు జరిగే మొత్తము పూజాకార్యక్రమము ఈటివి తీర్థయాత్ర కార్యక్రమములో ప్రసారము చేయుటకు నిర్వాహకులురాబోతున్నారు.కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని పురోహితులు తెలిపారు.

బ్ర.శ్రీ యజ్ఞం సంపత్కుమార శర్మ,
(ప్రధానార్చకులు)
సెల్ -8885299917.

ఆలయ కమిటి సభ్యులు.
సుతారి అంజయ్య (అధ్యక్షులు)
సెల్:9441944494
బొంబోతుల రవీందర్ గౌడ్ (ప్రధాన కార్యదర్శి)
సెల్:9951053181
బెల్దె విశ్వనాథం (కోశాధికారి)
సెల్:9848149611
మరియు కార్యవర్గ సభ్యులు
శ్రీసంకష్టహర మహాగణపతి క్షత్రము,
పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీ(శివపురము),
కామారెడ్డి (జిల్లా ఒ మం),



తెలంగాణ.

# సిరికొండ అంగన్వాడీ కేంద్రాలలో ఆరోగ్య లక్ష్య అంగన్వాడి స్థాయి పర్యవేక్షణ

- మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం

- సిరికొండ గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ఆధ్వర్యంలో

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ నియోజకవర్గం జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో స్థానిక అంగన్వాడీ కేంద్రాలలో ఆరోగ్య లక్ష్మ అంగన్వాడి స్థాయి పర్యవేక్షణ మరియు సమావేశం సిరికొండ గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ఆధ్వర్యంలో గర్భిణీ బాలింతలు ఇంట్లో తీసుకుని ఆహారం కాకుండా అదనంగా పోషకాహారం తీసుకునేలా అంగన్వాడీ కేంద్రం కు వచ్చి ఒక పూట సంపూర్ణ భోజనం తీసుకోవాలని సూచించారు పోషకాహారం ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని సూచించారు అనంతరం మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సర్పంచ్ ముదం రవి ఉప సర్పంచ్ చిట్యాురి మల్లయ్య వార్డు సభ్యులు తల్లులు అంగన్వాడీ టీచర్లు ప్రతిభ సునంద సోమలత సువర్ణ ఆయాలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.





# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

- బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మనరసింహారావు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన మైనార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ గౌస్ పాషా సోదరుడు సయ్యద్ సాదిక్ పాషా ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను సోమవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, జోగిని శంకర్, మారం కుమార్, నాయకులు మ్యాకల రవి, అంజద్ పాషా, వాసాల శ్రీనివాస్, మాడిశెట్టి కృపాల్, పోతు అనిల్, సయ్యద్ ఉమర్, మంతెన సంతోష్, రఫిక్, అసద్, అబ్బు, రిజ్వాన్, షాకీర్ పాష తదితరులు ఉన్నారు.



# 12,682 మెట్రిక్ టన్నుల యూరియా లభ్యత

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- యూరియా స్టాక్ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 5:

జిల్లాలో ప్రస్తుతం 12,682 మెట్రిక్ టన్నుల యూరియా లభ్యత ఉందని, ఎటువంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని మండలాల్లో రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు సమగ్ర చర్యలు చేపట్టామని, మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ప్రైవేట్ డీలర్లకు అందుబాటులోకి తీసుకు రావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో 12 వేల 682 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, ఇప్పటివరకు రైతులకు 25 వేల 773 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు కలెక్టర్ తెలిపారు. యూరియా కేంద్రాల వద్ద టెంట్, కుర్చీలు, త్రాగునీరు అన్ని మౌళిక సదుపాయాల కల్పన చేసినట్లు, రైతులు టోకెన్లు పొంది, వాటి ప్రకారం నిశ్చింతగా యూరియా తీసుకొని వెళుతున్నట్లు కలెక్టర్ అన్నారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా 185 కేంద్రాల్లో యూరియా పంపిణీ జరిగినట్లు కలెక్టర్ అన్నారు. జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షస్తోందని అన్నారు. జిల్లాలో యూరియా కొరత లేదని, యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, కావాల్సిన యూరియా జిల్లాలో అందుబాటులో ఉందని తెలిపారు. ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వేములవాడ పట్టణంలో ఎలక్ట్రికల్ బైక్ షోరూం ప్రారంభం

- ముఖ్య అతిథితులుగా ఎదురుగట్ల సర్పంచ్ సంధ్య తిరుపతి

- మాజీ సర్పంచ్ సోయినేని కరుణాకర్

- మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ లో నూతనా ఎలక్ట్రికల్ బైక్ షోరోం సోమవారం రోజున ప్రారంభించారు ప్రస్తుత పర్యావరణ పరిరక్షణ లో భాగంగా ఈ బైక్ ఎంతో మేలు చేస్తుంది అని తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయాణం చేయవచ్చానని మారుతున్న కాలాన్ని బట్టి ఎలక్ట్రికల్ బైక్ వాడకం చాలా మంచిది తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ ఎదురు గట్ల సర్పంచ్ కడారి సంధ్య తిరుపతి మాజీ సర్పంచ్ సోయినేని కరుణాకర్ అనంతపల్లి సర్పంచ్ చిలుక బాబు ఎన్యు జె ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కోడం కనకయ్య జిల్లా కమిటి కార్యదర్శి చిలుక దేవదాసు అర్ఎస్ ఎలక్ట్రికల్ స్కూటీ షాప్ యాజమాన్యం కోడం శ్రీనివాస్ బా భత్తుల రమేష్ మరియు కుటుంబ సభ్యులు రాజు మిత్రబృందం బిల్లా కృష్ణ బాబు మల్లేశం శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.






# సిరికొండ అంగన్వాడీ కేంద్రాలలో ఆరోగ్య లక్ష్య అంగన్వాడి స్థాయి పర్యవేక్షణ

- రిజర్వేషన్లు తగ్గించినా పంచాయతీల్లో బీసీలు సత్తా చాటారు - కొండ దేవయ్య పటేల్
- బీసీల హామీలను నెరవేర్చిన తర్వాతే మున్సిపల్ ఎన్నికలు జరపాలి: పొలాస నరేందర్
- పాత రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్తే బీసీల ఆగ్రహం తప్పదు - ప్రభుత్వంపై బీసీ నేతల హెచ్చరిక

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించి తీరాలని బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్, ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జ్ పొలాస నరేందర్ డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం జిల్లాలోని బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో నిర్వహించిన బీసీ ముఖ్య నేతల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం పాత రిజర్వేషన్లతోనే మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేస్తూ, ఈ నెలలోనే షెడ్యూల్ విడుదల చేయాలని చూస్తున్నట్లు దినపత్రికల ద్వారా తెలుస్తోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు కనీసం 23 శాతం రిజర్వేషన్లు కూడా ఇవ్వకుండా, కేవలం 17 శాతానికే పరిమితం చేసినప్పటికీ, బీసీల్లో వచ్చిన రాజకీయ చైతన్యంతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో 46.15 శాతం, రాష్ట్రవ్యాప్తంగా 39.5 శాతం సర్పంచ్ స్థానాలను గెలుచుకుని బీసీలు తమ సత్తా చాటారని గుర్తు చేశారు.మున్సిపల్ ఎన్నికల్లో సైతం 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుంటే, బీసీలు తమ కృషితో పంచాయతీల కంటే రెట్టింపు సీట్లను గెలిచి తీరుతారని ధీమా వ్యక్తం చేశారు.ప్రభుత్వం బీసీలకిచ్చిన హామీలను రాజ్యాంగబద్ధంగా, శాస్త్రీయంగా అమలు చేసిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని కోరారు. బీసీ సమస్యల పరిష్కారం కోసం త్వరలో బీసీ నేతలతో భేటీ నిర్వహిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నామని, అయితే ఈ విషయంలో మరింత జాప్యం జరగకూడదని వారు పేర్కొన్నారు. బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు బీసీల పక్షన నిలబడి 42 శాతం రిజర్వేషన్ల అమలుకై కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా బీసీ సాధికారిత సంఘం నేతలు కందుకూరి రామాగౌడ్, కత్రోజు ప్రభాకర్, ఎట్టెం సాయికృష్ణ, నేరెళ్ళ అనిల్, గోగికారి రాజు, గోగికారి లక్ష్మణ్ రాజు, దుంపట పెల్లి రాజేశం, కుంభం రవి తదితరులు పాల్గొన్నారు.





# జరాజన్న రిటైర్డ్ ప్రధాన అర్చకులు స్థానాచార్యులు అప్పాల భీమా శంకర్ శివైక్యం

- తీవ్ర సంతాపం తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం రిటైర్డ్ ప్రధాన అర్చకులు స్థానాచార్యులు శ్రీ అప్పాల భీమా శంకర్ శివైక్యం చెందటం పట్ల రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు స్వామివారి సేవలో నిత్యం నిమగ్నమై, భక్తులలో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించిన మహోన్నత వ్యక్తి మనల్ని విడిచి వెళ్లడం తీరని లోటని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. వారి కుంటుంబ సభ్యులకు విప్ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు మరియు వేములవాడ పుర ప్రముఖులు బిఆర్ఎస్ బీజేపీ మరియు ఇతర పార్టీల పట్టణ నాయకులు సంతాపం తెలియజేశారు.

# కొనసాగుతున్న బిఆర్ఎస్ పార్టీలో చేరికల పర్వం

బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మనరసింహారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన రుద్రవరం కాంగ్రెస్ కార్యకర్తలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బిఆర్ఎస్ పార్టీలో రోజురోజుకు చేరికలపర్వం కొనసాగుతూనే ఉంది.. సోమవారం వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు దాదాపు 50 మంది కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మనరసింహారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పార్టీ ఎంతో పటిష్టంగా ఉందని, రాబోయేకాలంలో అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీ అని, కేటీఆర్ సారథ్యంలో, నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మనరసింహారావు సారథ్యంలో వేములవాడ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందని విశ్వసించి.. పార్టీలోకి చేరామని తెలిపారు. పచిమట్ల తిరుపతి, అనుముల మల్లేశం, పెంట రాజిరెడ్డి కూతురు నరేష్ అనుముల బాలయ్య ,పార్వతి రవి, పార్వతి నర్సయ్య, పార్వతి కనకయ్య, ఆసిన్వర్ది అంజయ్య, వంకాయల రాజన్న, కాదుదుల మల్లయ్య,కట్ట రమేష్, గజ్జెల వెంకటేశ్,లింగంపల్లి అజయ్,బెజుగం అజయ్, పాసుల మధు, బెజుగం అనిల్,అదుదుల కిషన్ తో పాటు మరికొంత మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు మొత్తం 50 మంది పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, సీనియర్ నాయకులు మ్యకల రవి పార్టీ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షలు నడిగొట్ల హరికృష్ణ, రుద్రవరం సర్పంచ్ ఊరడి సునీత రాజిరెడ్డి, ఉపసర్పంచ్ బెజుగం మహేష్, వార్డు సభ్యులు అలిపిరి సురేష్, సంతపురీ లావణ్య మహేందర్ రెడ్డి, బాణాల రాజు, గుండెల్లి శ్రీనివాస్, మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కట్ట తిరుపతి, తునికి నరేష్, తాడేం లాచయ్య, గుండెలి రాజు, కట్ట ఎల్లయ్య, కుశ మల్లయ్య, ఏల్లా రాంరెడ్డి, పచిమట్ల శ్రీనివాస్, వంకాయల నరేష్, ఎరుగొక్కుల దేవయ్య, కూతురు బక్కయ్య, బత్తుల శ్రీనివాస్, వంకాయల గట్టయ్య, కుశ రాజిరెడ్డి, ఎరుకల మల్లారెడ్డి, పార్వతి అంజయ్య, చిత్కూరు అశోక్, ఎరుకల లచిరెడ్డి పార్టీ నాయకులు పాల్గొన్నారు..



# రుద్రవరంలో మాల సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ

- ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ ఊరడి సునీత రాజిరెడ్డి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో మాల సంఘం ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ ఊరడి సునీత రాజిరెడ్డి హాజరై కొబ్బరి కాయ కొట్టి భూమి పూజ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వేములవాడ ఆది శ్రీనివాస్ మంజూరు చేసిన 4 లక్షల నిధులతో ఈ భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. దళిత వాడల్లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నిధులు కేటాయించినందుకు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బెజుగం మహేష్, మాల సంఘం అధ్యక్షడు ఎరుగొక్కుల రమేష్ , పిల్లి కనకయ్య, ఊరడి రాజిరెడ్డి, కత్తి కనకయ్య, గాలిపెల్లి స్వామి తో పాటు వార్డు సభ్యులు తునికి నరేష్, ఎరుకల రజిత కిషన్, అలిపిరి సురేష్ రెడ్డి, వంకాయల మహేశ్వర్, గుండెల్లి శ్రీనివాస్, ఎరుగొక్కుల రేవతి బాలయ్య మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్యాక్స్ డైరెక్టర్లు, మాజీ వార్డు సభ్యులు, మాల సంఘం పాలక వర్గం మరియు గ్రామ పెద్దలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఒకే రోజులో 141 మందికి కోర్టు శిక్షలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లాలో మద్యం సేవించి వాహనం నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలకు ప్రత్యక్షంగానీ, పరోక్షంగానీ ప్రధాన కారణమవుతున్నారు. కొన్నిసార్లు మద్యం సేవించి వాహనం నడిపినవారు స్వయంగా ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతుండగా, ఎన్నో కుటుంబాలు దాని వల్ల రోడ్డున పడుతున్నాయి.ఈ పరిస్థితి దృష్టిలో ఉంచుకొని కామారెడ్డి జిల్లా పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి, జిల్లా వ్యాప్తంగా నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. పట్టుబడిన వాహనదారులను కోర్టులో ప్రవేశపెట్టి, న్యాయమూర్తుల ఎదుట హాజరుపేయడం ద్వారా జైలు శిక్షలు లేదా జరిమానాలు విధించడం జరుగుతోంది.సోమవారం రోజున డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో కోర్టు మొత్తం 141 మందికి శిక్షలు విధించింది: కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్: 1 వ్యక్తికి 2 రోజు జైలు ఒ 12 మందికి 1 రోజు జైలు శిక్ష (?1000 జరిమానా ఒక్కోరికి) బిక్నూర్ పోలీస్ స్టేషన్: 2 మందికి 1 రోజు జైలు శిక్ష (?1000 జరిమానా ఒక్కోరికి) దోమకొండ పోలీస్ స్టేషన్: 1 వ్యక్తికి 1 రోజు జైలు శిక్ష (?1000 జరిమానా ఒక్కోరికి) సదాశివనగర్ పోలీస్ స్టేషన్: 1 వ్యక్తికి 1 రోజు జైలు శిక్ష (?1000 జరిమానా ఒక్కోరికి).జరిమానాల వరంగా, కామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో 73 కేసులకు రూ.76,000, దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 11 కేసులకు రూ.11,000, మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో 5 కేసులకు రూ.5,000, రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో 2 కేసులకు రూ.2,000, బిక్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 18 కేసులకు రూ.20,000, దోమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో 5 కేసులకు రూ.6,000, బీబీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో 4 కేసులకు రూ.4,000, సదాశివనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 6 కేసులకు రూ.7,000 జరిమానాలు విధించబడ్డాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 141 కేసులు నమోదు కాగా, మొత్తం రూ.1,48,000/- జరిమానా విధించబడింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ, “మీ కుటుంబాన్ని, ఇతరుల ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని మద్యం సేవించి వాహనం నడపవద్దు. మీ నిర్లక్ష్యం వల్ల కొందరు ప్రాణాలు కోల్పోతున్నారు, మరికొందరు వికలాంగులై జీవితాంతం బాధపడుతున్నారు. ఇకనైనా వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపకూడదు. మీరు గమ్యానికి సురక్షితంగా చేరుకోవడమే కామారెడ్డి జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం” అని జిల్లా ఎస్పీ తెలిపారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మేడారం సమ్మక్క సారక్క మహా జాతర పోస్టర్ ఆవిష్కరణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మంత్రులు ఆలయ పూజారులు వేములవాడ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మేడారం సమ్మక్క సారక్క మహా జాతర ఆహ్వానాన్ని మంత్రులు ఆలయ పూజారులతో కలిసి అందజేసి మేడారం మహా జాతర పోస్టర్ ను ముఖ్యమంత్రి మంత్రులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించడం జరిగింది ఇచ్చట మంత్రులు ఎమ్మెల్యేలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంలో, విద్యార్థులకు రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంలో, కామారెడ్డి విద్యానికేతన్ హై స్కూల్లో విద్యార్థులకు రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.కార్యక్రమంలో జిల్లా పోలీస్ సిబ్బంది విద్యార్థులకు రోడ్డు భద్రతా నిబంధనల ప్రాముఖ్యతను వివరించి, ట్రాఫిక్ నియమాలను పాటించే విధానాలపై మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మహేష్ సిబ్బంది పాల్గొన్నారు.విద్యార్థులు “ట్రాఫిక్ భద్రత ప్రతిజ్ఞ”ను స్వీకరించడం ద్వారా రోడ్డు భద్రతపై తమ బాధ్యతను గుర్తించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ యందు దొరికిన 87 మందికి జైలు శిక్ష జరిమానా

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ యందు దొరికిన 87 మందిని కోర్టు యందు హాజరుపరచగా పదమూడు మందికి ఒక్క రోజు జైలు శిక్ష మరియు 1000 రూపాయల జరిమానా, మిగిలిన 74 మందికి వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధించిన రెండవ తరగతి ప్రధాన న్యాయమూర్తి టి. చంద్రశేఖర్.డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లో దొరికిన వారికి పోలీస్ స్టేషన్ యందు స్థానిక ఎస్.హెచ్. ఓ. నరహరి కౌన్సెలింగ్ నిర్వహించారు.



## మర్రిపెల్లి లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతన పాలకవర్గానికి సన్మానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం మర్రిపెల్లి లో నూతన పాలకవర్గానికి మా పద్మశాలి సంఘం తరఫున సన్మానించడం జరిగింది దీనిలో సర్పంచ్ లాస్య ప్రణీత్ మరియు ఉపసర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లు అందరూ మరియు పద్మశాలి సంఘం సభ్యులు అధ్యక్షులు ఆడెపు అశోక్ ఉపాధ్యక్షులు దాసరి వెంకటేశం మరియు పద్మశాలి సంఘ సభ్యులు అందరూ హాజరై సన్మానించడం జరిగింది.



## మార్కాపురం ప్రెస్ క్లబ్‌లో బీజేపీ మీడియా సమావేశం

మార్కాపురం జిల్లా ప్రెస్ క్లబ్‌లో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ప్రజా సమస్యల పరిష్కారానికి బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారుడాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల లోపం, రైతుల ఇబ్బందులు, యువతకు ఉపాధి అవకాశాల కొరత వంటి సమస్యలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా బీజేపీ శ్రేణులు క్షత్రస్థాయిలో పనిచేస్తున్నాయని అన్నారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తంగిరాల అశోక్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. ప్రజల మధ్య పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్, చిన్నయ్య సతీష్ పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## నిలదీస్తామన్న వారు పారిపోయారు

### - చర్చ పెడితే తోకముడిచారు
### - బిఆర్ఎస్ గైర్హాజరుపై మండిపడ్డ
### - భట్టి, శ్రీధర్ బాబు

**హైదరాబాద్,జనవరి5 నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తామని బీఆర్ఎస్ నాయకులు ఎందుకు అసెంబ్లీ నుంచి జారుకున్నారని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని నిలదీస్తామని బీరాలు పలికిన ఎమ్మెల్యేలు.. ఇప్పుడు సభ నుంచి తోకముడిచారని ఎద్దేవా చేశారు. సోమవారం ఆయన మిడియాతో మాట్లాడుతూ.. సభాపతిని అవమానపరిచేలా వ్యవహరించిన బీఆర్ఎస్ సభ్యులపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. బీఏసీ సమావేశంలో యక్ష ప్రశ్నలు వేసిన ఆ పార్టీ నాయకులు.. ఇప్పుడు అసలు కనిపించట్లేదన్నారు. ”శాసన సభలో ముఖ్యమైన అంశాలపై చర్చ జరిగే సమయంలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు గైర్హాజరు కావడం సరికాదు. వాస్తవాలను ప్రజల ముందు ఉంచేందుకే ప్రభుత్వం సభలో కృష్ణా జలాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఏర్పాటు చేసింది. దీనిపై అభ్యంతరాలు ఉంటే సభలో చెప్పాలి కానీ, బయట చెప్పడం సమంజసం కాదు‘అని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. ఇకపోతే బీఏసీలో అన్ని అంశాలపై చర్చించాలని భారత రాష్ట్ర సమితి పట్టుబట్టిందని, వారి కోరిక మేరకు అన్ని అంశాలపై చర్చ పెడుతున్నట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అయితే, పాలమూరు - రంగారెడ్డిపై చర్చ పెడితే బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ భయపడిపోయారని భట్టి విమర్శించారు. ఇబ్బంది అయిన రోజున వాకౌట్ చేశారంటే ఫర్వాలేదు కానీ.. మిగతా రోజులు ఎందుకు సభకు రాలేదని ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకంపై చర్చ బీఆర్ఎస్‌కు ముఖ్యం కాదా? అని ఎద్దేవా చేశారు. సభ ఎన్ని రోజులు నడపాలనేది స్పీకర్ పరిధిలోని అంశమని తెలిపారు. బీఏసీకి చెందిన ఏ నిర్ణయమైనా స్పీకర్ పరిధిలోనే ఉంటుందన్నారు. మండలిలో ఎమ్మెల్సీ కవిత భావోద్వేగానికి లోనైంది నిజమేనని, ఆమె ఏం మాట్లాడారో రికార్డు అయ్యాయని తెలిపారు.

# నల్ల నేల గాయానికి 47 ఏండ్లు



**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మరువలేని మందమర్రి తిరుగుబాటు అంటూ అనేక సందర్భాల్లో సీనియర్ జర్నలిస్ట్ స్వర్గీయ మునీర్ సార్ చెప్పిన మాటలను యువ జర్నలిస్ట్ గా నీలగిరి వార్త ప్రతినిధి అడిగిన ప్రశ్నలకు మునీర్ సార్ ఇచ్చిన వివరణ ఆధారంగా నీలగిరి వార్త కథనం. మునీర్ సార్ చెప్పిన మాటలు, దశాబ్దాల తరబడి కొనసాగిన భూస్వాముల, గూండాల దాష్టీకానికి వ్యతిరేకంగా ప్రత్యక్ష యుద్ధం చేసిన బొగ్గు గని కార్మికుల చరిత్ర ఇది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తిర్యాని, లక్షట్ పేట్, మందమర్రి, కాసిపేట ప్రాంతాలకు చెందిన భూస్వాముల గురించి పుచ్చలపల్లి సుందరయ్య వంటి మహా నేతలు అరవై ఏళ్ల క్రితం చెప్పడం జరిగింది అంటే అర్థం చేసుకోవచ్చు వారికి ఉన్న భూములు ఏమిటో. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం 1950, 60 దశకంలో మందమర్రి ప్రాంతంలో ప్రారంభమైన బొగ్గు గనుల పై అధికారం అధికారులకు, ప్రభుత్వానికి ఉన్న ఆధిపత్యం మాత్రం 1980 వరకు స్థానిక భూస్వామిలకే ఉండేది. ఆ ఆధిపత్యం కేవలం గనుల వరకు మాత్రమే కాదు ఇక్కడ ఉన్న చెట్టు పుట్ట, కొండ కోన వరకు, ఈ ప్రాంత ప్రజల మీద ఫ్యూడల్ ప్రభావం ఉండేది అనేది నల్ల నేల చరిత్ర. ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఖమ్మం ఇలా అనేక ప్రాంతాల నుండి వచ్చిన నిరుపేద కుటుంబాలకు చెందిన రైతులు స్థానిక భూస్వామి రాసిచ్చిన చిట్టి ఆధారంగా గనిలో ఉపాధి పొందారు. నౌకరీ కోసం గ్రామాల్లో తమకు ఉన్న భూములను అమ్ముకోవడం లేదా తాకట్టు పెట్టడం వచ్చిన డబ్బులు 1000, 1500, 2000 రూపాయలను భూస్వామికి లేదా అయినా గుమాస్తాకు చెల్లించుకుంటే తప్ప ఇక్కడ నౌకరీ దొరికే పరిస్థితి లేకుండా పోయింది. లంచం ఇచ్చుకోలేని వారు సి.ఎస్.పి కేంద్రంగా బొగ్గు లోడింగ్ అన్ లోడింగ్ కార్మికులుగా లేదా మరోచోట వెట్టిచాకిరికి నియమించబడేవారు. అలా నియమించబడ్డ కార్మికులు నిరంతరం భూస్వామి, అయిన కిరాయి హంతకులైనా గుండాల ద్వారా తీవ్రమైన దోపిడీకి, హింసకు గురైయ్యారు. మహిళల అత్యాచారాలు ఇక్కడ సర్వసాధారణంగా మారాయి. అలా ఓ రోజు జనవరి 5.1979లో స్థానిక కే.కే1 గని వద్ద లోడింగ్, అన్ లోడింగ్ చేసే కార్మికుల నుంచి వారికి ఇచ్చే కూలీలో 50 శాతం డబ్బు అక్రమంగా గుండాలు వసూలు చేయడంతో అప్పటి ఏ.ఐ.టీ.యూ.సీ నాయకుడు స్వర్గీయ వీ.టీ అబ్రహం, స్వర్గీయ మునీర్, మరికొంత మంది యువకులు కలిసి గని వే బ్రిడ్జి దగ్గరకు వెళ్ళి కమీషన్ల వసూలును అడ్డుకున్నాం. ఈ క్రమంలో గుండాలను నివారించడం అదే సమయంలో అబ్రహం సార్, అలాగే నామీద గొడ్డళ్లు, సబ్బల్లు, కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. రక్తపు మడుగులో పడిన మమ్మల్ని కార్మికులు, మిత్ర బృందం ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన తెలిసిన మందమర్రి ప్రజలు ఆగ్రహంతో ఉడికిపోయారు. జనవరి 6వ తేదీన భూస్వాములకు వ్యతిరేకంగా సింగరేణి వ్యాప్తంగా బొగ్గు బావులు బంద్ అయిపోయాయి. కార్మికులు విధులు బహిష్కరించి పెద్ద ఎత్తున ర్యాలీగా రావడం అందులో విద్యార్థులు, యువకులు పెద్ద సంఖ్యలో చేరడం కేకే5 గని నుండి కార్మిక వాడల మీదుగా ర్యాలీ సాగింది. కార్మికులు, నిరసనకారులు భూస్వామికి చెందిన సినిమా హాల్, మద్యం దుకాణాలను, ఆస్తులను ధ్వంసం చేస్తూ, దగ్ధం చేస్తూ ర్యాలీని నిర్వహించారు. గుండాలకు చెందిన ఇండ్లకు వారి అడ్డాలలో ఉన్న షెడ్లకు నిప్పు పెట్టారు. ఏడు కణాల మోరీ మీదుగా నాగపూర్ హైదరాబాద్ జాతీయ రహదారి వద్దకు వేలాది కార్మికులు ర్యాలీగా చేరుకునే సరికి అక్కడే మరో మద్యం దుకాణాన్నికి నిప్పు పెట్టడం పెద్ద ఎత్తున సాయుధ పోలీసులు అక్కడికి చేరుకొని లాఠీచార్జ్ మొదలు పెట్టారు. అప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో ఎలాంటి హెచ్చరిక చేయకుండానే పోలీసులు కాల్పులు జరపడంతో ఆరుగురు కార్మికులు కాటం చంద్రయ్య, శీలంశెట్టి నారాయణ, పానుగంటి పోచం, దుర్గయ్య, సి.చంద్రయ్య, మరో కార్మికుడు మొత్తం ఆరుగురు అక్కడికక్కడే నేలకొరిగారు. 18



మంది కార్మికులు తుపాకీ గుండ్లతో తీవ్రంగా గాయపడ్డారు. పెద్ద సంఖ్యలో అరెస్టు అయ్యారు. సిపిఐ కమ్యూనిస్టు పార్టీ ఈ సందర్భంలో జరిగిన అరెస్టులకు నిరసనగా బందుకు పిలుపునివ్వడం జరిగింది. ఒక విధంగా నాడు కోల్ బెల్ట్ ప్రాంతంలో ఉద్యమాలు విస్తరించడానికి అన్యాయానికి వ్యతిరేకంగా, గుండాయిజానికి వ్యతిరేకంగా ప్రజలు కదిలి పోరాడడానికి ఈ సంఘటన దోహదపడిందని పేర్కొనవచ్చు. సింగరేణిలో ఈ సంఘటన మరుపురానిది, మరిచిపోలేనిది ఇందులో ప్రాణాలను కోల్పోయిన కార్మికులను నల్లబంగారు నేల ఎన్నటికీ మర్చిపోలేదు. కార్మికవర్గం గుండెల్లో వారు నిరంతరం ఉండిపోతారు. ఈ సంఘటన తర్వాతే దాదాపు కోల్ బెల్ట్ ప్రాంతాలో గూండాయిజం, ఫ్యూడల్ ఇజం తగ్గిందని ఓ ఇంటర్వ్యూలో మునీర్ మదిలోని మాటలను అనిల్ భగత్ కు వివరించారు. మావోయిస్టుల చేతిలో హత్యకు గురైన అబ్రహం, అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చివరి శ్వాస వరకు జనం కోసం బ్రతికిన మునీర్ సార్ పాలితుల హృదయంలో ఎప్పటికీ పదిలంగా ఉంటారు పాలకులను ప్రశ్నిస్తుంటారు..

## వేములవాడను టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయాలి

### - అసెంబ్లీలో ప్రభుత్వ విప్
### - ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

దక్షణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని కేంద్రంగా చేసుకొని పర్యాటక రంగాన్ని విస్తృతంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. శాసనసభలో టూరిజం శాఖపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన, వేములవాడలో పర్యాటకాభివృద్ధికి ఉన్న అపార అవకాశాలను వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవదాయ శాఖ ఆధ్వర్యంలో వేములవాడ ఆలయ అభివృద్ధికి ఇప్పటికే సుమారు రూ.150 కోట్ల నిధులు వెచ్చిస్తూ విస్తరణ పనులు ఊపందుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ మంత్రి,ఉమ్మడి జిల్లా మంత్రులు సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు.ప్రతి శుక్ర, శని, ఆదివారాలతో పాటు సోమవారం రోజున కూడా వేములవాడకు 50 వేల నుంచి లక్ష వరకు భక్తులు తరలివస్తున్నారని తెలిపారు. ఈ నేప థ్యంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు టూరిజం శాఖ ద్వారా ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు.వేములవాడ గుడి చెరువులో బోటింగ్ సౌకర్యం ఏర్పాటు చేస్తే భక్తులకు మరింత ఆకర్షణగా ఉంటుందన్నారు. అలాగే రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సమీపంలోని నాంపల్లి గుట్టకు రోప్‌వే ఏర్పాటు చేస్తే పర్యాటకులకు ప్రత్యేక అనుభూతి కలుగుతుందని చెప్పారు. ఆ ప్రాంతం ఎత్తైన ప్రదేశం కావడంతో అక్కడ ఒక ఎయిర్‌క్రాఫ్ట్ మోడల్ ఆకర్షణ కూడా ఏర్పాటు చేయవచ్చని సూచించారు.మిడ్ మానేరు డ్యామ్‌లో కూడా బోటింగ్‌కు విశేష అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం సిరిసిల్ల వద్ద నిరుపయోగంగా ఉన్న బోటును అక్కడికి తరలించి, అదనపు బోట్లు ఏర్పాటు చేస్తే వేములవాడకు వచ్చే భక్తులకు మరింత పర్యాటక అనుభవం లభిస్తుందన్నారు.వేములవాడలో నిర్మించిన హరిత హోటల్ సరైన ప్రమాణాలతో లేకపోవడంతో భక్తులు ఆశించిన స్థాయిలో వినియోగించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నూతన ప్రమాణాలతో పునర్నిర్మాణం చేసి అదనపు సౌకర్యాలు కల్పించాలని కోరారు. అలాగే సిరిసిల్ల జిల్లా కేంద్రంలో 90 శాతం పూర్తయిన హరిత హోటల్ను మిగిలిన పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని వినతి

మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి వ్యతిరేకంగా ఎన్డీఏ ప్రభుత్వం తెచ్చిన వి బి ఆర్ ఏ ఎం జి చట్టాన్ని అమలు పరచకుండా పాత చట్టాన్ని కొనసాగించాలని మార్కాపురం మండలంలోని రాయవరం, నాయుడుపల్లి, పెద్ద యాచవరం, దరిమడుగు, ఈడుపూరు, శివరాంపురం మరియు కొండేపల్లి గ్రామ పంచాయతీ అధికారులకు కార్యదర్శులకు ఈ వినతి పత్రాన్ని అందజేయడం జరిగినది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ షర్మిలా రెడ్డి గారి ఆదేశాల మేరకు మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు షేక్ సైదా గారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. జరిగినదిగ్రామీణ ప్రాంతంలో పేదరిక నిర్మూలన కోసం, ఉపాధి కల్పించడం కోసం 2005లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం సోనియా గాంధీ నాయకత్వంలో మన్మోహన్ సింగ్ గారి నేతృత్వంలో మహాత్మా గాంధీ గారి పేరుతో తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని నేటి మోడీ ప్రభుత్వం నీరుగార్చే విధంగా ,క్రమంగా రద్దు చేయాలని దురుద్దేశంతో మహాత్మా గాంధీ పేరును సైతం ఆ పథకానికి తొలగించి కొత్త చట్టం తీసుకు వచ్చినందుకు నిరసనగా అనేక గ్రామల్లో పంచాయతీ ప్రజలకు మరియు పంచాయతీ కార్యదర్శులకు ఈ క్రింది అభ్యంతరాలు తెలియజేస్తున్నాము. విన్నపాన్ని తెలపడం జరిగినది. 1.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు జాతిపిత మహాత్మా గాంధీని అవమానించడమే. 2.కొత్త చట్టంలో పనిని కూలీలకు హక్కుగా కాకుండా కానుకగా మార్చుడం, ప్రభుత్వం ముందుగా నిర్ణయించిన పనులకే పరిమితమవడం వల్ల కూలీలు పనిని హక్కుగా పొందడం బలహీనపడుతుంది. 3.పాత చట్టం ప్రకారం 90% నిధులు కేంద్రమే బరాయిస్తూ ఉండగా కొత్త చట్టంలో 60 శాతం నిధులు మాత్రమే ఇచ్చి మిగిలిన



40% రాష్ట్రాలు సమకూర్చుకోవాలంటే రాష్ట్రాలపై ఆర్థిక భారాన్ని మోపడమే ఆర్థికంగా బలహీనంగా ఉన్న రాష్ట్రాలకు ఇది శాపంగా మారింది.ఇది ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే విధంగా ఉంది. 4.వ్యవసాయ సాగు సమయంలో 60 రోజులు పథకం నిలిపేసే అధికారం రాష్ట్రాలకు ఇవ్వడం వల్ల కూలీలు బేరమాడే శక్తి తగ్గి తక్కువ వేతనాలకి వ్యవసాయ పనులకు వెళ్ళవలసి వస్తుంది. 5.రాష్ట్రాల పరిమితులను కేంద్రమే నిర్ణయించడం వల్ల ప్రతిపక్షలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు నిధులు తగ్గించే అవకాశం ఉంది.ఇటువంటి కొత్త మార్పులు పేదల జీవనోపాధిని దెబ్బతీస్తాయి. కనుక మాకు ఉన్న తీవ్రమైన అభ్యంతరాలను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని పాత చట్టాన్ని అమలులో ఉంచాలని మా విన్నపాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని అభ్యర్థిస్తూ, మార్కాపురం మండలంలోని గ్రామ పంచాయితీ కార్యదర్శులకు వినతి పత్రాన్ని అందజేయడం జరిగినది.

## అర్జీదారులసమస్యలనుసత్కారమే పరిష్కరించాలి

### - ఆర్డీవో రాణి సుస్మిత

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు డివిజన్ స్థాయి పిజిఆర్ఎస్ అర్జీల స్వీకరణలో జవాబుదారితనంతో పాటు సమర్థవంతమైన పరిష్కారం ఉండాలని కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి రాణి సుస్మిత స్పష్టం చేశారు.సోమవారం కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్‌తో పాటు డివిజన్ స్థాయి పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించగా, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా రెవెన్యూ క్లినిక్ ద్వారా 9, పిజిఆర్ఎస్ ద్వారా 18 అర్జీలను స్వీకరించినట్లు ఆర్డీవో తెలిపారు.గోపాలపురం, చిట్యాల, దుద్దుకూరు, దేవరపల్లి, కొవ్వూరు తదితర గ్రామాలకు చెందిన పలువురు దరఖాస్తుదారులు తమ భూములకు సంబంధించిన వివిధ సమస్యలను ఆర్డీవో దృష్టికి తీసుకువచ్చారు. వెబ్‌ల్యాండ్‌లో భూమి మమటలు నమోదు కాకపోవడం, సర్వే చేయించిన భూములను తిరిగి అప్పగించకపోవడం, ఇంటికి మంచినీటి కనెక్షన్ పేరుతో తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వకపోవడం, కొందరి భూములను అక్రమంగా ఆక్రమించడం వంటి ఫిర్యాదులు ఉన్నట్లు తెలిపారు.అదేవిధంగా పింఛన్లు మంజూరు కాకపోవడం, మరణించిన కుటుంబ సభ్యులకు రావాల్సిన బీమా, ఆరోగ్య బీమా నిధులు అందకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు



న్నామని దరఖాస్తుదారులు పేర్కొన్నారు. ఈ సమస్యలన్నింటిపై సంబంధిత శాఖలు తక్షణమే విచారణ చేపట్టి న్యాయం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ ఏవో, ఇతర సిబ్బంది, డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : రైతులకు మరింత మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామంలో భూ సర్వే పూర్తైన అనంతరం అర్హులైన రైతులకు రాష్ట్ర రాజముద్రతో ముద్రించిన కొత్తపట్టాదారు పాస్‌పుస్త కాలను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు రైతులకు పంపిణీ చేశారు. ఐ పంగిడి గ్రామంలో సోమవారం రెవెన్యూ సభనిర్వ హించారు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతులకు భూమిపై స్పష్టమైన హక్కులు కల్పించడమే లక్ష్యంగా ఆధునిక సాంకేతికతతో భూ సర్వేలు నిర్వ హిస్తోందన్నారు. భూ కొలతలు, సరిహద్దుల నిర్ధారణ సాంకేతిక పరిజ్ఞానంతో చేపట్టడం వల్ల దశాబ్దాలుగా కొనసాగుతున్న భూ వివాదాలకు పరిష్కారం లభిస్తోందని తెలిపారు. గతంలో భూ పట్టాదారు పాస్‌పు స్తకాల్లో వ్యక్తిగత ఫోటోలు ముద్రించడం జరిగిందని, ప్రస్తుతం ఆ విధానాన్ని మార్చి రాజ్యాంగబద్ధంగా రాజముద్రతో పాస్‌పు స్తకాలు జారీ చేస్తున్నామని చెప్పారు. దీంతో రైతుల్లో నమ్మకం పెరిగిందన్నారు. ఐ పంగిడి గ్రామంలో 416 మంది సంభ్యులకు కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ చేశామని పట్టా పుస్తకాలు అందడంతో రైతులు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు, బీమా సౌకర్యాలను సులభంగా పొందగలుగుతున్నారని పేర్కొన్నారు. రైతు సంక్షమమే కేంద్రబిందువుగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఏఎంసీ చైర్మన్ నాదెండ్ల శ్రీరామ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం సర్వేలో అవకతవకలు జరిగాయని వ్యక్తిగత ఫోటోలు పెట్టుకుని పాస్ పుస్త



కాలు ఇచ్చారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని రద్దు చేయించి రీ సర్వే చేయించి రాజము ద్రలతో కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగర్జున కొవ్వూరు మండల టిడిపి అధ్యక్షులు బేతిన నారాయణ కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు బిజెపి కొవ్వూరుమండల అధ్యక్షురాలు దేగల సునీత వైస్ ఎంపీపీ వీరమల్లు నారాయడు ఏఎంసీ డైరెక్టర్లు కొప్పాకు విజయకుమార్ జొన్న బాలకృష్ణ , గ్రామ కమిటీ అధ్యక్షులు బొల్లా నాగరాజు చౌటుపల్లి శివ కోమటి కృష్ణంరాజు , పెరుగు సాంబశివ , పూటి జగదీష్ , సెక్రెటరీ భూపతి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు మండలంలో ఆ సాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కొవ్వూరు రూరల్ ఎస్సై కె శ్రీహరి అన్నారు కొవ్వూరు మండలం ఐపంగిడి గ్రామంలో సోమవారం రెవెన్యూ సభ జరిగింది ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ కూటమి నాయకులు హాజరయ్యారు .గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై కె శ్రీహరి ఆ సాంఘిక సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ అపరిచితి వ్యక్తులకు ఓటిపి ఆధార్ నెంబరు చెప్పవద్దని ఎటువంటి వాట్సప్ లింకులను ఓపెన్ చేయవద్దని రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు ఓవర్ స్పీడ్ తో వాహనాలు నడపరాదని వాహనదారులు హెల్మెట్ పెట్టుకోవాలని కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని దొంగతనాలు ఎక్కువ జరుగుతున్నాయని ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎవరైనా గంజాయి నాటు సారా విక్రయిస్తే వెంటనే తన దృష్టికి తెలియజేయాలని ఆన్లైన్ బెట్టింగ్ యాప్లో ఎవరో వాడవద్దని దీనివల్ల జీవితాలు పాడైపోతున్నాయని సంక్రాంతి సందర్భంగా ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు పేకాట జూదం కోడిపందాలు ఆన్లైన్ బెట్టింగ్ ఎక్కడా జరగకుండా గ్రామస్తులు బాధ్యత తీసుకోవాలని ఏదైనా సమాచారం ఉంటే 9440796623 ఈ ఫోన్ నెంబర్ కు వెంటనే తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చాగల్లు ఎస్సై కె నరేంద్ర పాల్గొన్నారు.



# స్వచ్ఛతతోనే గ్రామానికి గుర్తింపు స్వచ్ఛ సంక్రాంతి సభలో కలెక్టర్ రాజబాబు వ్యాఖ్యలు

**మార్కాపురం జిల్లాజనవరి 5**

**నీలగిరి వార్త ప్రతినిధి.**

పరిసరాల పరిశుభ్రతను పాటించినప్పుడే ప్రజలకు గౌరవం, గుర్తింపు లభిస్తుందని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల శుభ్రతను అలవాటు చేసుకుని జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. సోమ వారం మార్కాపురం మండలం తిప్పాయ పాలెం గ్రామంలో నిర్వహించిన 'స్వచ్ఛ సంక్రాంతి ఉ వికసిత్ భారత్ జీ రామ్ జీ గ్రామసభ' కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. మార్కాపురం జిల్లా ఏర్పాటైన అనంతరం నియోజకవర్గ స్థాయిలో తొలిసారిగా గ్రామసభను తిప్పాయపాలెంలో నిర్వహించడంతో కలెక్టర్, ఎమ్మెల్యేలకు గ్రామస్తులు డప్పు వాయిద్యాలు, పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు. గ్రామసభను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, పరిశుభ్రతపై ప్రజ ల్లో అవగాహన పెంపొందించడంతో పాటు 'వికసిత్ భారత్ ఉ జీ రామ్ జీ చట్టం' కింద గ్రామస్థాయిలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయ డానికే ఈ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెలా ఒక ప్రత్యేక ఇతివృత్తంతో పరిశుభ్రత కార్యక్రమాలు చేపడుతున్నామని, ఈ నెలలో 'స్వచ్ఛ సంక్రాంతి' పేరుతో విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రజల భాగస్వామ్యం ఉంటేనే పరిసరాల స్వచ్ఛతతో పాటు సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ, ప్రజల మద్దతు, సహకారంతోనే ప్రత్యేక జిల్లాను సాధించుకున్నామని అన్నారు. తనకు లభించిన ఈ పునర్జన్మను మార్కాపురం ప్రాంత అభివృద్ధికి అంకితం చేస్తానని ప్రకటించారు. గత ఏడాదిన్నర కాలంలోనే నియోజకవర్గంలో 119 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు నిర్మించామని తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా స్థాయి ఆసుపత్రిగా అభివృద్ధి చేసినట్లు చెప్పారు. గ్రామాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాగించిందని, వ్యర్థాల నిర్వహణ, పారిశుద్ధ్యం, రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసి రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమ న్నారు. పరిశ్రమల ఏర్పాటుకు మార్కా పురం జిల్లాలో విస్తారమైన భూములు అందుబాటులో ఉన్నాయని, దీని ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగు తాయని పేర్కొన్నారు. ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లించాలని, అవసరానికి తగిన విధంగా గోకులం షెడ్లు కేటాయించాలని ఎమ్మెల్యే కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్ర మంలో వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు, భవిష్యత్తు ప్రణాళికలను డీపీఓ వెంకటేశ్వరరావు, జడ్పీ సీఈవో చిరంజీవి, డ్వామా పీడీ జోసఫ్ కుమార్,





ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ప్రజలకు వివరిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను కలెక్టర్, ఎమ్మెల్యే, గ్రామస్తులు సందర్శించారు. ఈ కార్య క్రమంలో ఇంచార్జ్ సబ్ కలెక్టర్ శివరా మిరెడ్డి, మండల స్థాయి అధికారులు, గ్రామ సర్పంచ్ బి. కుమారి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ షేక్ సబ్జీ ఘనంగా జయంతి వేడుక

**కొవ్వురు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు మండలంలో యూటీఎఫ్ కొవ్వూరు టీమ్ ఆధ్వర్యంలో కొవ్వూరు పట్టణం పిఎంఎం ఎం హై స్కూల్ లో మహానేత, కమ్యూనిస్టు ఉద్యమ వీరుడు కామ్రేడ్ షేక్ సబ్జీ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు, మండల కార్యవర్గ సభ్యులు పాల్గొని కామ్రేడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శ్రమజీవులు, ఉపాధ్యాయ వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాన కార్యదర్శి ఎం.డి. ఇమ్రాన్ బాషా, జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసన్, గౌరవ అధ్యక్షులు పి.వి. రవి కుమార్, మహిళా కార్యదర్శి ఈ. ఉమాదేవి డి మహేష్ మరియు మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.




# ప్రజలకు భరోసా ఇచ్చిన పోలీస్ శాఖ మార్కాపురం జిల్లాలో తొలిసారిగా ప్రజా సమస్యల ఫిర్యాదుల కార్యక్రమం

**మార్కాపురం జిల్లా జనవరి 05**

**నీలగిరి వార్తప్రతినిధి**






నూతనంగా ఏర్పాటైన మార్కాపురం జిల్లాలో ప్రజల సమస్యలకు మరింత చేరు వగా పోలీస్ సేవలు అందించాలనే లక్ష్య ంతో జిల్లా పోలీస్ కార్యాలయం, మార్కా పురంలో సోమవారం ప్రజా సమస్యల ఫిర్యాదుల కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు అధ్యక్షత వహించారు. కొత్త జిల్లా ఏర్పాటు అనంతరం తొలి సారిగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 48 ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. ఫిర్యాదిదారులతో ముఖాముఖి సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకుని, చట్ట పరిధిలో వేగంగా పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు. భూ వివాదాలు, కుటుంబ కలహాలు, మోసాలకు సంబంధించిన కేసులు, మహిళలపై వేధింపులు, ఆర్థిక మరియు గ్రామస్థాయి సమస్యలను ప్రజలు ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి ఫిర్యాదును గంభీరంగా పరిగణనలోకి తీసుకుని, బాధితులకు న్యాయం జరిగేలా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుం దని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. అందిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులతో వెంటనే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చర్చించి, సమస్య తీవ్రతను బట్టి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును నమోదు చేసి, నిర్ణీత గడువులో పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వృద్ధులు, నడవ లేని పరిస్థితిలో ఉన్న బాధితుల సమస్య లను ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుని, అవసరమైతే సంఘటన స్థలాలను సంద ర్శించి చట్టపరంగా సత్వర న్యాయం అంది ంచాలని పోలీస్ అధికారులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా సివిల్, భూ, ఆర్థిక వివాదాలు, చీటింగ్ కేసులు, అత్తరింటి వేధింపులకు సంబ ంధించిన ఫిర్యాదులు ఎక్కువగా నమో దయ్యాయి. దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, జిల్లా కేంద్రంలోనే ఉన్నతాధికారులకు తమ సమస్యలను నేరుగా వినిపించే అవకాశం కల్పించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు భయపడకుండా తమ సమస్యలను పోలీస్ శాఖకు తెలియజేయాలని, ప్రజల విశ్వా సమే పోలీస్ శాఖకు బలమని ఎస్పీ హర్షవర్ధన్ రాజు అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సమస్యల పరిష్కారమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కా పురం డీఎస్పీ యు. నాగరాజు, మార్కా పురం సీఐ సుబ్బారావు, త్రిపురాంతకం సీఐ అసం, గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య, పొదిలి సీఐ రాజేష్ కుమార్తో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు చేరువగా ప్రభుత్వ యంత్రాంగం మార్కాపురం కలెక్టరేట్లో 'మీకోసం' కార్యక్రమం

**మార్కాపురం జిల్లాజనవరి 5 నీలగిరి వార్తప్రతినిధి.**

కలెక్టరేట్లో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే ఉద్దేశంతో 'మీకోసం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు కూడా హాజరై ప్రజా సమస్యలను వినిపించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేశారు. నియోజకవర్గాలవారీగా అర్జీలు రాసేందుకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రజల సౌకర్యార్థం టెంట్లు, ప్రత్యేక తాగునీటి వసతులు కల్పించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో అర్జీదారులు తరలివచ్చారు. తమ సమస్యలను అధికారులకు నేరుగా తెలియజేసేందుకు అవకాశం లభించిందని ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు చేరువగా పాలన సాగించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి 'మీకోసం' కార్యక్రమం నిదర్శనంగా నిలిచింది.



# మంత్రలుతో కలసి బస్సులో సిఎం ప్రయాణం

**హైదరాబాద్,జనవరి5 నీలగిరి వార్తప్రతినిధి.**

సీఎం రేవంత్ రెడ్డి ఆర్టీసీ బస్సులో బస్సులో ప్రయాణించారు. శాసనసభ సమావేశాల అనంతరం అసెంబ్లీ నుంచి బంజారాహిల్స్‌లోని ప్రసాద్ ల్యాబ్స్ వరకు మంత్రులతో కలిసి ఆయన బస్సులో ప్రయాణం చేశారు. ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రత్యేకంగా ప్రదర్శించిన 'ఫులే' సినిమాను మంత్రులు, సీనియర్ నేతలతో కలిసి సీఎం వీక్షించారు.